జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 356 విశాఖపట్నం | బుధవారం 23 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ఎన్నికల సమరానికి...

# వైసిపి సై...

## అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్న జగన్



అమరావతి,: సార్వత్రిక ఎన్నికలు స మీపిస్తున్న వేళ అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎన్ని కల బరిని సిద్ధం చేసుకుంటున్నారు. ఒకవైపు పార్టీ పై పూర్తిస్థాయి పట్టు సాధించుకుంటూ మరోవైపు పరిపాలనా పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటు న్నారు. ఈనేపథ్యంలోనే గడచిన వారం రోజులు గా ఆయన పలు అంశాలపై తీవ్రం గాకసరత్తు చేస్తున్నారు. అసెంబ్లి వర్షాకాల సమా వేశాలను వచ్చే నెల మొదటి వారంలో నిర్వహిం చాలని యోచిస్తున్నారు. ఈ సమావేశాలను కీలకం గా నిర్వహించాలని భావిస్తున్నారు. ఎన్నికలను దృష్టి లో ఉంచుకుని ప్రవేశ పెట్టాల్సిన బిల్లులు, ఆమో దం తెలపాల్సిన పథకాలు, నిధుల సమీ కరణ, కొత్త లబ్దిదారులకు అవకాశం కల్పించడం తదితర అంశాలపై మేథోమథనం చేస్తున్నారు. ఈమేరకు పార్టీ సీనియర్లు, ఆయా రంగాల్లో నిష్ణాతుల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. గతం లో ఎదు రైన అనుభవాలను క్రోడీకరిస్తూ ఈసారి అటు వం టి పరిస్థితులు ఎదురైతే తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. మరీ ము ఖ్యంగా ప్రస్తుతం అమలవుతున్న నవ ర త్నాలకు సంబంధించి మరింత సంక్షేమాన్ని అందించేలా చర్యలు తీసుకోబోతున్నారు. లబ్దిదా రుల సంఖ్య ను మరింతగా పెంచేందుకు విధివిధా నాలను సరళతరం చేయాలని భావిస్తున్నారు.ఇక విశాఖ రాజధానిగా చేసుకుని క్యాంపు కార్యాలయా న్ని కూడా ప్రారంభించే అంశంపై కూడా పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

(మిగతా 2లో..)




# జలజగడం

హైదరాబాద్, : కృష్ణానది యాజమాన్యం బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశానికి తెలంగాణ గైర్హాజరైంది. ఇప్పటికే అనేక పర్యాయాలు లేఖల ద్వారా అభ్యంతరాలు, డిమాండ్లు తెలియచేసిన నేపథ్యంలో కొత్తగా సమావేశంలో చర్చించా ల్సిన అంశాలు ఏమున్నాయనే అభిప్రాయం తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు వ్యక్తం చేశారు. కృష్ణా పరివాహక ప్రాంతం అధికంగా ఉన్న తెలంగాణకు కృష్ణా జలాల్లో ఆంధ్రతో సమానంగా నీటివాటా కావాలని చేసిన ప్రతిపాదనలకు కేఆర్ఎంబీ ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోకపోవడం పట్ల అధికారులు విచారం వ్యక్తం చేశారు. బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల్లో 511 ఏపీ, 299 తెలంగాణ వాటాగా ఉండటం పట్ల అభ్యంతరం తెలియ చేస్తూ ఇప్పటికే కేఆర్ఎంబీకి తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ రావు లేఖరాశారు. తెలంగాణ పొదుపుగా కాపాడుకున్న 18 టీఎంసీల నీటిని వాటాకు అదనంగా చేర్చాలని మురళీధర్ లేఖలో కేఆర్ఎంబీని కోరారు. అయితే ప్రస్తుతం జరిగిన సమా వేశానికి మురళీధర్ హాజరుకాకున్నా ప్రతిపాదనలు కేఆర్ఎంబీ ముందుడటంతో నిర్ణయం తీసుకోవల్సిన బాధ్యత కూడా బోర్డుకు ఉందని అధికారులు చెప్పారు. ఇదిలా ఉండగా సోమవారం జలసౌధలో కృష్ణా నది యాజమాన్యం బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశానికి కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి రాయిపురే, ఆంధ్ర ఈఎన్సీ నారాయణరెడ్డి హాజరయ్యారు.

(మిగతా 2లో..)

# 28న ఢిల్లీకి చంద్రబాబు

### ఓట్ల తొలగింపుపై ఈసికి ఫిర్యాదు చేయనున్నటిడిపి అధినేత



అమరావతి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 28న ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు వ్యవహారంపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నారు. ఓట్ల తొలగింపులో ఉరవకొండ తరహా ఘటనలు ఉన్నాయని ఆయన సీఈసీ దృష్టికి తీసుకెళ్లనున్నారు. వైసీపీ సానుభూతిపరులకు సంబంధించిన దొంగ ఓట్లను చేర్చడం, టీడీపీ అనుకూల ఓట్లను తొలగించడం తదితర అంశాలను ప్రస్తావించనున్నారు.. వాలంటీర్లతో టీడీపీ, వైసీపీ అనుకూల ఓట్ల సమాచారాన్ని ప్రభుత్వం సేకరిస్తోందని.. తద్వారా అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని సీఈసీకి చంద్రబాబు తెలియజేయనున్నారు. ఓట్ల అక్రమాలపై ఉరవకొండ, పర్చూరు, విజయవాడ, విశాఖ తదితర ఘటలకు సంబంధించిన సాక్ష్యాలను అందజేయనున్నారు. ఉరవకొండ అవతవకలకు పాల్పడ్డ ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసిన విషయాన్ని ఈసికి తెలుపనున్నారు చంద్రబాబు.. ఇదే సమయంలో టీడీపీ నేతల ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడం లేదని కేంద్ర ఎన్నికల సంఘానికి వివరించనున్నారు. అక్రమాలు నివారించాలని, బాధ్యులైన ప్రతి ఒక్కరిపైనా ఉరవకొండ తరహా చర్యలు తీసుకోవాలని కోరనున్నారు.

# నేషనల్ ఐకాన్‌గా సచిన్

### ఎన్నికల సంఘంతో ఒప్పందం



న్యూఢిల్లీ: లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌తో ఎన్నికల సంఘం ఒప్పందం కుదుర్చుకోనున్నది. ఎన్నికలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సచిన్‌ను నేషనల్ ఐకాన్‌గా ఈసీ నియమించనున్నది. బుధవారం దీనిపై ఒప్పందం కుదరనున్నది. రాబోయే ఎన్నికల్లో యువతకు ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు సచిన్ పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలే టార్గెట్‌గా సచిన్ ఓటర్ల చైతన్య ప్రచారం నిర్వహిస్తారని ఈసీ తెలిపింది. అనేక రంగాలకు చెందిన మేటి వ్యక్తుల్ని నేషనల్ ఐకాన్స్‌గా ఈసీ తమ ప్రచారం కోసం నియమించుకుంటోంది. గతంలో పంకజ్ త్రిపాఠి, ఎంఎస్ ధోనీ, ఆమిర్ ఖాన్, మేరీ కోమ్‌లను కూడా ఎన్నికల ప్రచారం కోసం ఈసీ వాడుకున్న విషయం తెలిసిందే.

# బ్రిక్స్‌లో బలమైన సహకారంపై చర్చిస్తాం: మోదీ



ఢిల్లీ: బ్రిక్స్ సభ్య దేశాలు భవిష్యత్తులో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి, వ్యవస్థీకృత అభివృద్ధిని సమీక్షించుకోవడానికి జొహాన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న సమావేశం కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. ఆయన మంగళవారం ఉదయం దిల్లీ నుంచి దక్షిణాఫ్రికాకు పయనమయ్యారు. ఈ సారి బ్రిక్స్ సమావేశం వివిధ రంగాల్లో సభ్య దేశాల మధ్య బలమైన సహకారానికి సంబంధించిన అజెండాను పరిశీలిస్తుందని వెల్లడించారు. “పేద దేశాలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలు, బహుళపక్ష వ్యవస్థల సంస్కరణలను చర్చించడానికి బ్రిక్స్ విలువైన వేదికగా మారిందని భావిస్తున్నాను” అని ప్రధాని మోదీ తన ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ప్రధాని ఎక్స్ (ట్విటర్)లో ఓ పోస్టు చేశారు. “జొహాన్నెస్‌బర్గ్‌లో జరగనున్న బ్రిక్స్ సమావేశంలో పాల్గొనేందుకు దక్షిణాఫ్రికాకు వెళుతున్నాను. బ్రిక్స్–ఆఫ్రికా, బ్రిక్స్‌ప్లస్ సమావేశాలు కూడా జరగనున్నాయి. పేద దేశాల సమస్యలు, ఇతర అభివృద్ధి అంశాలపై చర్చించేందుకు ఇది వేదికగా మారింది” అని ట్వీట్‌లో పేర్కొన్నారు..

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact

9441503772, 9000621111

TS Contact

9154958315,8886022523



మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV

NEWS IS RIGHT

# త్వరలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు..!




ఢిల్లీ: తెలంగాణతోపాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగా ఈ నెల 24 నుంచి రెండు రోజుల పాటు ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల సంఘం అధికారులు పర్యటిస్తారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సారథ్యంలో ఎన్నికల కమిషనర్లు, అధికారులు పర్యటిస్తారు. ఈ నెలాఖరులో మిజోరంలో పర్యటిస్తారని ఈసీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి ముందుగా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)తోపాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పర్యటించి.. ఏర్పాట్లను సమీక్షిస్తారు. వచ్చే అక్టోబర్–నవంబర్‌లో ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరం, రాజస్థాన్ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతాయి. ఈ ఏడాది డిసెంబర్ 17తో మిజోరం అసెంబ్లీ పదవీ కాలం ముగుస్తుంది. మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉంది. తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల అసెంబ్లీలకు వచ్చే ఏడాది జనవరిలోని వివిధ తేదీలతో గడువు ముగుస్తుంది. తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధికారంలో ఉండగా, మధ్యప్రదేశ్‌లో బీజేపీ, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి.

## మీరు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలి.. చిరుకు చంద్రబాబు బర్త్‌డే విషెస్



హైదరాబాద్: ప్రజాపాలన ప్రతినిధి: మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు..నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ట్విట్టర్ వేదికగా చంద్రబాబు చిరుకు బర్త్‌డే విషెస్ తెలిపారు.హో"స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగి సినీ అభిమానుల హృదయాలలో చిరంజీవిగా చిరస్థానాన్ని పదిలపరుచుకున్న మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు. సినీ పరిశ్రమ భవిష్యత్తును, సినీ కార్మికుల సంక్షేమాన్ని సదా కోరుకునే మీరు.. నిండు నూరేళ్లు ఆరోగ్య ఆనందాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను"హోఅంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## 49వ డివిజన్లో.2011లో నిర్మించిన వాటర్ ట్యాంక్ నేటికీ వినియోగంలో లేదు.. ఈ వాటర్ ట్యాంక్వినియోగంలోకి తీసుకొచ్చేందుకు జనసేన కృషి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం. అనేక సంవత్సరాల క్రితం నిర్మించిన వాటర్ టాంక్ . అభివృద్ధికి అవినీతికి నిలువెత్తు నిదర్శనం 49వ డివిజన్లోని వాటర్ ట్యాంకులే..వాటర్ ట్యాంక్వినియోగంలోకి తీసుకొచ్చేందుకు జనసేన కృషి .మ్ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వం రెండో విడతలో భాగంగా 37 వ రోజు 49 వ డివిజన్. ఫ్రైజర్ పేట, చేబ్రోలు వారి వీధి వద్ద నుండి ప్రారంభించి కొండ ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్న జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్. మాట్లాడుతూ. 49వ డివిజన్లో గత రెండు రోజులుగా జనసేన పార్టీ ఇంటింటికి పర్యటన చేస్తుందని అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని.. బోరింగ్ పంపులు ఉన్నాయి కానీ పనిచేయడం లేదు. .. కాలం చెల్లిన కరెంటు స్తంభాలు.. గత 12 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిధులతో నిర్మించినటువంటి వాటర్ ట్యాంక్ నేటి వరకు ప్రజలకు వినియోగంలో లేకుండా పోయింది. ఈ వాటర్ ట్యాంక్ పై జనసేన పార్టీ తరఫున మేము. ప్రత్యేక దృష్టి పెట్టి త్వరలోనే ఈ వాటర్ ట్యాంకు ప్రజలకు వినియోగంలోకి వచ్చే విధంగా కృషి చేస్తామని.. జనసేన పోతిన మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ నాయకులు. ఇతర డివిజన్ ఇన్చార్జీలు. అధ్యక్షులు .జనసేన పార్టీ నాయకులు. వీర మహిళలు పాల్గొన్నారు.

## చిట్వేలి పెనగలూరు మండలాల్లో అంగన్వాడి హెల్పర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అన్నమయ్య జిల్లా :ప్రజాపాలన ప్రతినిధి: ఐసిడిఎస్ చిట్వేలి ప్రాజెక్టు పరిధిలోని చిట్వేలి, పెనగలూరు మండలాల్లోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చిట్వేలి సిడిపిఓ రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిట్వేలి మండలంలోని మైలపల్లి పంచాయతీ వైఎస్ఆర్ ఎస్టి కాలనీ నందు హెల్పర్ పోస్ట్ కు ఎస్టి కులానికి చెందిన అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే పెనగలూరు మండలంలోని కట్టా వారిపల్లి,ఇండ్లూరు వన్ అంగన్వాడి కేంద్రాల్లో ఓసి జనరల్ అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు అలాగే ఓబిలి హెచ్ డబ్ల్యు అంగన్వాడీ కేంద్రానికి ఎస్సీ కులానికి చెందిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొత్తంగా ప్రాజెక్టు పరిధిలోని నాలుగు అంగన్వాడి కేంద్రాలలో హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ఈనెల 22వ తారీకు ఉదయం 10 గంటల నుండి ఆగస్టు 31 వ తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని ఆమె తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ ఆధార్ ధ్రువీకరణ పత్రంతోపాటు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు అలాగే పదవతరగతి మార్క్ లిస్టు తో కూడిన ధ్రువపత్రాలను చిట్వేలి కొత్త బస్టాండ్ లోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమర్పించాలని ఆమె తెలియజేసారు.



## కేసీఆర్‌ను ఓటమి భయం వెంటాడుతోంది: అర్వింద్..



నిజామాబాద్: ప్రజాపాలన ప్రతినిధి: గజ్వేల్‌లో ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ కామారెడ్డిలోనూ పోటీ చేస్తున్నారని ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు..నిజామాబాద్‌లో ఆయన కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారాస, ఎంఐఎం దోస్తీతో మైనార్టీలకే నష్టమన్నారు. మోదీ పాలనతో ముస్లింలకు భద్రత కలిగిందని, భాజపాకి వాళ్ల ఓటింగ్ కూడా పెరుగుతుందని అన్నారు. భాజపాకి ఓటు వద్దనుకుంటే నోటాకు వేయాలని సూచించారు. ముస్లింలను కేసీఆర్ ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని విమర్శించారు..

## పులిచేరి రమేష్‌బాబు సారధ్యంలో.మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజున 'కేక్ కట్ చేసి రిక్షా కార్మికులకు టీ షర్టులు పంపిణీ: పోతిన మహేష్..



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ.. మెగాస్టార్ చిరంజీవి 68వ జన్మదిన వేడుకలను విజయవాడ కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద విజయవాడ పశ్చిమ నియోజకవర్గ చిరంజీవి యువత కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పాల్గొన్నారు. తొలుత కమిటీ వారు ఏర్పాటుచేసిన కేక్ కట్ చేశారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటుచేసిన రిక్షా కార్మికులకు టీ షర్టులు పంపిణీ చేశారు. తదుపరి కార్యక్రమాన్ని ఉద్దేశించి మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ చిరంజీవి యువత అర్గనైజర్ పులిచేరి రమేష్‌బాబుకి మరియు కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన పార్టీ విజయవాడ తరఫున మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. మెగాస్టార్ చిరంజీవి సేవ భావం, మంచి మనసు, సమస్యల పట్ల వారు స్పందించే గుణం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మదర్ థెరిస్సాకి నిజమైన వారసుడు చిరంజీవి గారేనని, సమాజంలో బడుగు బలహీన వర్గాలు, పల్లకీలు ఎక్కేందుకు సామాజిక మార్పు కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, లక్షలాది మందికి రక్తదానం, నేత్రదానం, ప్లాస్మా దానం మరియు కరోనా సమయంలో కార్మికులకు నిత్యవసర సరుకులు అందించడం వంటి గొప్ప సేవా కార్యక్రమాలు చేసినందువల్లే మెగాస్టార్ చిరంజీవి కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి అయ్యారని, అటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమస్యలు ఉన్నవారికి అండగా నిలవాలన్నారు. అదేవిధంగా ఇతర పార్టీలో ఉన్న చిరంజీవి యువత సొంత ఇల్లు లాంటిదైనా జనసేన పార్టీలోకి వచ్చేయాలని, ఇతర పార్టీలు వారికి ఎప్పుడు అద్దె ఇల్లు లాంటిదేనని, ఇతర పార్టీలో ఉన్న చిరంజీవి అభిమానులు, నాయకులు జనసేన పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చొక్కర రమణ, పొలిశెట్టి శివ, సరగడ దుర్గారావు, రౌతు దుర్గారావు, చిటికిరెడ్డి దుర్గారావు, పొట్నూరి శేషు, బంకా అనిల్, గానుగుల కుమార్, సూరబత్తుల వెంకన్న, జనసేన పార్టీ నాయకులు పెట్టేటి నాంచారయ్య, రాయల పవన్‌కుమార్, చిరంజీవి అభిమాన సంఘాల నాయకులు, పవన్‌కల్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలోనే చదువుకోవాలి: ఐసిడిఎస్ చిట్వేలి ప్రాజెక్ట్ సిడిపిఓ రాజేశ్వరి



అన్నమయ్య జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: : వీధి బాలలు బాలకార్మికులు నిర్మూలనకై ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిట్వేలి పట్టణంలోని మేదర వీధి, కుమ్మర వీధి లలో ర్యాలీ నిర్వహించారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది.ఈ ర్యాలీలో చిట్వేలి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రాజేశ్వరి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని అయినప్పటికీ అక్కడక్కడ పిల్లలు పనుల్లో ఉండడం బాధాకరమన్నారు. వీధి బాలలు, బాల కార్మికులు రక్షణకై ఆపరేషన్ ముస్కాన్ పేరుతో మంగళవారం బుధవారం స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. అందులో భాగంగా చిట్వేలి పట్టణంలోని ఓ దుకాణంలో పనిచేసే ఇద్దరు 16 సంవత్సరాల బాలురను గుర్తించామన్నారు వారిని పోలీసుల సమక్షంలో వారి తల్లిదండ్రులకు అప్పగించామని తెలిపారు.ఎవరైనా ఆర్థిక పరిస్థితులు బాగోలేక చదువుకోలేని పరిస్థితి ఉంటే అలాంటి పిల్లల కోసం ప్రభుత్వం హోమ్స్ నిర్వహిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఐసిడిఎస్ చిట్వేలి ప్రాజెక్ట్ గ్రేడ్ వన్ సూపర్వైజర్లు ఆర్ వసుంధరమ్మ,విజయ కుమారి, విశాలాక్షి గ్రేడ్ 2 సూపర్వైజర్ సురేఖ రాణి, చిట్వేలి పోలీస్ స్టేషన్ సిబ్బంది రాధిక,రాజేష్, స్థానిక అంగన్వాడి వర్కర్లు సుజాత, కుమారి స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరసం జాతీయ అధ్యక్షులుగా పెనుగొండ ఎన్నిక



ప్రజాపాలన ప్రతినిధి: గత మూడు రోజులుగా మధ్య ప్రదేశ్ రాష్ట్రం జబల్ పూర్ పట్టణంలో స్థానిక సత్య రక్ష కన్వెన్షన్ సెంటర్ (రాంగేయ రాఘవ స్మారక సభా వేదిక) నందు జరుగుతున్న అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం 18 వ మహాసభలు నేటి సాయంత్రంతో ముగిశాయి. వివిధ రాష్ట్రాల నుండి పాల్గొన్న ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. వలు పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మణిపూర్ రాష్ట్రంలో సాగుతున్న హింసాకాండ నివారణ, శాంతిని నెలకొల్పడంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, సమాజ ప్రగతిని కోరుకునే రచయితలకు స్వేచ్ఛ, రక్షణ కల్పించాలని, జబల్ పూర్ లో నిర్మితమవుతున్న అణు కర్మాగారాన్ని తక్షణమే నిలిపివేయాలని తీర్మానం చేశారు. కవులు రచయితలు తమ కలం గళానికి మరింతగా పదును పెట్టాలని , కార్ల్ మార్క్స్, అంబేత్కర్ ఆలోచన విధానంతో సాహిత్యం రావాలని, సామాజిక సమస్యకు అద్దం పట్టే సాహిత్యం రావాలని, క్రొత్త తరం రచయితలను ప్రోత్సహించాలని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.నూతన అధ్యక్షునిగా పెనుగొండ అరసం ఆలిండియా కమిటీ నూతన అధ్యక్షునిగా గుంటూరు కు చెందిన సీనియర్ న్యాయవాది పెనుగొండ లక్ష్మినారాయణ ఎన్నికవ్వగా, ప్రధాన కార్యదర్శిగా సుఖ దేవ్ సింగ్ శిర్సా మరొకసారి ఎన్నికయ్యారు.జాతీయ కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం నుండి వేల్పుల నారాయణ , కార్యవర్గ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, వల్లూరి శివప్రసాద్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఏపి ప్రతినిధులు ఏ ఎమ్ ఆర్ ఆనంద్, బొల్లినేని నాగార్జున సాగర్, మోతుకూరి అరుణ కుమార్, శిఖా ఆకాష్, బంగారు. ఆచార్యులు, ఉప్పల అప్పలరాజు చెరుకుపల్లి సింగా తదితరులు పెనుగొండను, ఘనంగా సత్కరించారు.

## మన టీఆర్ఎస్ పార్టీ లో అన్ని కులాలకు సముచిత స్థానం కల్పిస్తాం: జాతీయ నేత పురం సంతోష్ కుమార్



సూర్యాపేట:ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ లో రాబోయే శాసనసభ ఎన్నికల్లో మన టీఆర్ఎస్ పార్టీ అన్ని కులాలకు సముచిత స్థానం కల్పిస్తాం అని సూర్యాపేట పట్టణ కేంద్రంలోని ఓ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థుల సెలెక్షన్ కమిటీ ఛైర్మెన్ మరియు తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచార కమిటీ ఛైర్మెన్ పురం సంతోష్ కుమార్ మంగళవారం రోజున ఓ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా అన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోని నూట పంతొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో బీసీలకు అరవై మూడు సీట్లు,ఎస్సీలకు పంతొమ్మిది సీట్లు,ఎస్టీలకు పన్నెండు సీట్లు,మైనార్టీలకు పది సీట్లు,ఓసిలకు పదిహేను సీట్లల్లో అభ్యర్థులకు టికెట్లు ఇస్తామని అదేవిధంగా ముప్పై మూడు నుంచి ముప్పై తొమ్మిది శాతం మహిళలకే సీట్లు కేటాయిస్తామని,రాష్ట్రంలో ఇప్పటికే చాలా మంది అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులను కరారు చేశామని,తెలంగాణలో సర్కార్ ను ఏర్పాటు చేసేది మాత్రం మన టీఆర్ఎస్ పార్టీ నే అని ధీమా వ్యక్తం చేసి మాట్లాడారు.

## వైసిపి సై...

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా విశాఖలో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్‌లు చేపట్టిన పర్యటనలకు ప్రజల నుండి స్పందన పెద్దగా లేదని పార్టీ అధిష్టా నం గుర్తించింది. పవన్ వారాహి యాత్రను ఒక రొ ?జు ముందుగానే ముగించాల్సిన పరిస్థితులపై కూ డా వివరాలు సేకరిస్తోంది. ఈక్రమంలోనే వారికి ఆదరణ లేదంటే ఉత్తరాంధ్ర పజలను వైసీపీని ఆదరిస్తున్నారన్న సంకేతాలు స్పష్టంగా కనిపి స్తున్న యన్నది పార్టీ భావనగా ఉంది.ఈక్ర మంలోనే ఆలస్యం చేయకుండా విశాఖ కేంద్రంగా క్యాంపు కార్యాలయం ప్రారంభించేం దుకు వడి వడిగా అడుగులు వేయాలని భావిస్తున్నారు. ఆమే రకు ఒ కవైపు సెక్యూటిరీ అధికారులతోనూ, మరొ ?వైపు పార్టీ పెద్దలతోనూ సమాలోచనలు చేస్తు న్నట్లు గా తెలుస్తోంది. ఇక సాగునీటి ప్రాజెక్టు లను పూర్తి చేయడంపై ప్రత్యేక కార్యాచరణ రూ పొం దించా లని, ఆమేరకు వాటిని నిర్ణీణత గడు వులో పూర్తిచేసి ఎన్నికలకు వెళ్తే మంచి ప్రయో జనం ఉంటుందని బావిస్తు న్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**దసరా నాటికి గెలుపు గుర్రాల జాబితా**

విజయదశమి నాటికి పార్టీలో అభ్యర్థులను ఖరా రు చేయాలని అధినేత జగన్ సీరియస్‌గా దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే అటు ఇంటి లిజెన్స్ ఇటు ఐప్యాక్ ఇచ్చే సమాచారం తోపాటు దాదాపుగా 6 సర్వే సంస్థలతో నియో జకవర్గాల్లో అమాత్యుల పనితీరుపై వారికి తెలియ కుండానే స మాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలు స్తోంది. ఇప్పటికే ఈ సర్వే సంస్థలు రెండు దఫా లుగా అధినేతకు స మాచారం అందించాయాని, దసరా నాటికి మరో రెండు మూడు దఫాలుగా నివేదికలు ఇస్తాయని అంటున్నారు. మొత్తంగా చూస్తే దసరా నాటికి అభ్యర్థుల ఎంపిక దాదాపుగా ఖరారయ్యే అవకా శాలు స్పష్టంగా కనిపిసు న్నాయి. ప్రస్తుతం రాష్ట్రం లోని 175 నియోజ కవర్గాల పరిధిలో 36 మంది అభ్యర్థుల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని గుర్తించినట్లు సమా చారం. వీరు దసరా లోపు తమ పని తీరును మెరు గుపర్చుకుంటే అవకాశం కల్పించే యోచనలో అధినేత ఉన్నట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## జలజగడం

(మొదటి పేజీ తరువాయి)

అలాగే కేఆర్ఎంబీ జల నిపుణులు, ఆంధ్ర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ కుడికాలువకు ఐదు టీఎంసీలు విడుదల చేయాలని ఏపీ కేఆర్ఎంబీని కోరగా తెలంగాణ సమావేశానికి రాని నేపథ్యంలో ఈ అంశంపై కృష్ణా నది యాజమాన్యం బోర్డు ఛైర్మన్‌తో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని రాయిపురే చెప్పారు. తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ రాసిన లేఖలను రాయిపురే ఏపీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న నీటి వాటా 34:66ను ప్రస్తుత నీటి సంవత్సరం నుంచి శాశ్వతంగా సవరించి 50:50 నిష్పత్తిలో వాటా కావాలని కోరిన నేపథ్యంలో మరో సమావేశంలో ఈ అంశంపై ఆంధ్ర, తెలంగాణతో చర్చించనున్నట్లు చెప్పారు.

అయితే ప్రస్తుతం ఏపీ చేసిన ప్రతిపాదనలపై కేఆర్ఎంబీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కృష్ణాలో నీరు తక్కువగా ఉండటంతో తాగునీటి అవసరాలకే వినియోగించాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది. అయితే ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్‌కు సంబంధించి 30 టీఎంసీలు విడుదల చేయాలని కోరగా సభ్య కార్యదర్శి రాయిపురే మాట్లాడుతూ కేఆర్ఎంబీ ఛైర్మన్ శివానందకుమార్‌తో చర్చించి నిర్ణయం తీసుకోవల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో పలుకీలక అంశాలు చర్చించాల్సి ఉండగా తెలంగాణ ఈఎన్సీ రాకపోవడంతో చర్చ జరగలేదని అధికారులు చెప్పారు. పోతిరెడ్డిపాడుకు 80వేల క్యూసెక్కుల నీటిని తరలించేందుకు కొనసాగుతున్న హెడ్ రెగ్యులేటర్ పనులు నిలపాలని తెలంగాణ చేసిన డిమాండ్ పై ఇప్పటికీ కేఆర్ఎంబీ నిర్ణయం తీసుకోకపోవడం పట్ల తెలంగాణ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే వాటాకు మించి 51 టీఎంసీల నీటిని వాడుకున్న ఏపీ నాగార్జున సాగర్ నుంచి మరో 30 టీఎంసీలు కోరడాన్ని తెలంగాణ తప్పుబట్టింది. ఎగువ నుంచి ప్రవాహాలు లేకపోవడంతో నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజికి చేరువుగా ఉ న్నా ఏపీ అనేక కారణాలు చూపుతూ అదనంగా నీటి విడుదల కోరడం వింతగా ఉందని అధికారులు నిందించారు.

## ఇద్దరు మహిళలు హత్య.. మైనర్ బాలిక రేప్.. దోషికి ఉరిశిక్ష



చిత్తూరు : అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి మండలంలో రెండేళ్ల క్రితం జరిగిన తల్లి కూతుళ్లను హత్య చేసి, ఆపై వారి మైనర్ కూతుర్ని మానభంగం చేసిన కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ చిత్తూరు అదనపు జిల్లా న్యాయమూర్తి రమేష్ ఉరిశిక్ష విధిస్తూ మంగళవారం సంచలన తీర్పు చెప్పారు.పోలీసుల కథనం మేరకు.. ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి మండలం గంగిరెడ్డిపల్లికి చెందిన సరళమ్మ తో అదే ఊరికి చెందిన సయ్యద్ మౌలాలి అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఇద్దరి మధ్య జరిగిన గొడవలో ఆమెను హత్య చేసాడు.. ఆ విషయం తెలిసి నిలదీసిన సరళమ్మ తల్లి గంగులమ్మను కూడా హత్య చేసాడు. అంతటితో ఆగకుండా గంగులమ్మ మనవరాలు, సరళ కూతురు అయిన మైనర్ బాలికను మాన భంగం చేసాడు. 2021లో జరిగిన ఆ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న తంబళ్ళ పల్లె పోలీసులు మౌలాలిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఆ కేసును విచారించిన చిత్తూరు అదనపు జిల్లా న్యాయమూర్తి జస్టిస్ రమేష్ మంగళవారం నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు విధించారు. కేసును గవర్నమెంట్ తరఫున ఏపీపీ లోకనాథరెడ్డి వాదించారు.

## రైతు రాజ్యంగా జగన్ పాలన



నూజివీడు, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: రైతు లేనిదే రాజ్యం లేదని నమ్మి వ్యవసాయాన్ని పండుగ మాదిరి చేసిన స్వర్గీయ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలో వారి తనయుడు సిఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నట్లు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు పట్టణంలోని ట్రిపుల్ ఐటి మార్గంలో 50.70 లక్షల రూపాయలతో తలపెట్టిన పిఎసిఎస్ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి అవసరమైన అన్ని సదుపాయాలు, అవకాశాలను కల్పిస్తూ, వ్యవసాయ పరికరాలను అందించడం ద్వారా సాగుకు బంగారు బాటలు వేసినట్లు చెప్పారు. వ్యవసాయం దండుగ మాలిన పనిగా చెప్పిన చంద్రబాబు ను రైతులు ప్రజానీకం అంతా తరిమి కొట్టారని, నేడు జగన్ పాలనలో వ్యవసాయం పండుగ వాతావరణంలో కొనసాగుతోందన్నారు. రానున్న ఎన్నికలలో అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, అధికారులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

### అప్రిలియా నుంచి పూర్తి ... సరికొత్త ఎస్ఆర్ స్టార్మ్ 125

గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: ఇటాలియన్ పియాజియో గ్రూప్ యొక్క 100 శాతం అనుబంధ సంస్థ, ఐకానిక్ వెస్పా, స్పోర్టీ అప్రిలియా శ్రేణి స్కూటర్ల తయారీదారు అయిన పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాని పనితీరు లగ్జరీ పోర్ట్‌ఫోలియోకు ఆసక్తికరమైన జోడింపు చేస్తూ అప్రిలియా ఎస్ఆర్ స్టార్మ్ 125కి అద్భుతమైన జోడింపును ప్రకటించింది. కొత్త స్కూటర్ మాట్ బ్లాక్, మ్యాట్ రెడ్, మ్యాట్ ఎల్లో, గ్లోసీ వైట్ నాలుగు రంగుల్లో లభిస్తుంది అద్భుతమైన యాక్సలరేషన్ అందించగలదని నిరూపించబడిన అసాధారణమైన ఐ-గెట్ ఇంజన్ ను కలిగిన, కొత్త అప్రిలియా ఎస్ఆర్ స్టార్మ్ 125సిసి, 3-వాల్వ్ 4-స్ట్రోక్ ఇంజన్‌తో వస్తుందని పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 2డబ్ల్యు డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశీ పేర్కొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలను సెప్టెంబరు కల్లా పూర్తిచేయాలి...

**అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ది చేకూరాలి...**

**కైకలూరు నియోజకవర్గ సమీక్షలో పాల్గొన్న జిల్లా ఇంఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్..**



ఏలూరు, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: పేద ప్రజలకు మంచి జరగడమే మన రాష్ట్ర ప్రభుత్వ విధానమని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి పినిపే విశ్వరూప్ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం కైకలూరు నియోజకవర్గంలో అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, కైకలూరు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమీష్టి కృషితో బాధ్యతీయుత పరిపాలన అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షకు ఇది చక్కటి పరిష్కారమన్నారు. నియోజకవర్గ సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు లేవనేత్తిన జిల్లాస్థాయిలో పరిష్కరింపబడే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పేదప్రజల జీవన ప్రమాణాల స్థాయిని మెరుగు పరిచేందుకు నవరత్నాల కార్యక్రమం ద్వారా విన్నూత్న రీతిలో ఎన్నో సంక్షేమ పధకాలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. వాటిని అర్హులైన పేదలందరికీ అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పేదలందరికీ ఇళ్ళు పథకంలో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి లబ్దిదారులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను కూడా తెలుసుకుని వాటిని పరిష్కరించడం ద్వారా ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. కైకలూరు నియోజకవర్గంలో మంజూరైన 79 గ్రామ సచివాలయ భవనాలు, 45 రైతుభరోసా కేంద్రాలు, 57 వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణ పనులనుల్లో ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయని మిగిలిన వాటిని సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ కైకలూరులోని ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో అంభేద్కర్ భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజురుకు చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి మంత్రి పినిపే విశ్వరూప్ ను కోరారు. ఇప్పటికే ఇందుకోసం ఏలూరు పార్లమెంటు సభ్యులు 30లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. కైకలూరు సిహెచ్ సిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముదినేపల్లి, కైకలూరు తదితర ప్రాంతాల్లో కొండదొరలు శ్రీకాకుళం నుంచి కూలిపనికోసం రావడం జరిగిందని వారికి ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే దీనిపై జిల్లా కలెక్టర్ కమిటీ కుడా వేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి 27 సొసైటీలకు కమీషన్ విడుదల చేయవలసిందిని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఎస్సీ ఏరియాల్లో స్మశాన వాటికలకు కైకలూరు నియోజకవర్గం పరిధిలో భూమి కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. భూమి రీ సర్వేపై కొంతమంది కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ మంచి ఉద్దేశ్యంతో ఎంతో ధైర్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నూరు సంవత్సరాల తర్వాత భూమి రీ సర్వేను చేపట్టారన్నారు. దీనికి రైతులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. 22ఎ కి సంబంధించి సత్వర పరిష్కారం చూపవలసిన అవసరం ఉందని, తద్వారా రిజిష్ట్రేషన్లకు సులభతరం అవుతుందని దీనివలన ఎక్కువగా పేదవారికి లబ్ది చేకూరుతుందన్నారు. నియోజకవర్గంలో శిధిలావస్థకు చేరుకున్న 10 పశువుల ఆసుపత్రులను పునరుద్ధరించవలసిన అవసరం ఉందని ఇందుకు సుమారు రూ.4 కోట్లతో ప్రతిపాధనలు సిద్దం చేయడం జరిగిందని ఇందుకు నిధులు విడుదలకు చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రిని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలు సెప్టెంబరు30 కల్లా పూర్తిచేయవలసిన అవసరం ఉందని ఇందుకు స్థానిక శాసన సభ్యుల సహకారం కూడా ఎంతో అవసరం అన్నారు. ఈ భవనాల నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సామాగ్రితో పాటు బిల్లులు త్వరితగతిన చెల్లింపులు కూడా ప్రభుత్వం చేస్తున్నదన్నారు. కైకలూరు నియోజకవర్గంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో జగనన్న గ్రీని విలేజ్ స్థానిక శాసన సభ్యులు ప్రత్యేకమైన శ్రద్ధ చూపతున్నారన్నారు. ఇప్పటికే 300 ఇళ్లు పూర్తిచేయడం జరిగిందని మరో 800 ఇళ్లు నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ లేఅవుట్ లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలోని 4 మండలాల్లో 101 గ్రామాలకు గాను 91 గ్రామాల్లో ఓఆర్ఐ మ్యాప్స్ రావడం జరిగిందని, 19 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిందన్నారు. 48గ్రామాల్లో 13 నోటిఫికేషన్ పూర్తయిందని, 47గ్రామాల్లో తుది ఆర్ఓఆర్ పూర్తయిందన్నారు. పేదలందరికీ ఇళ్ళు పథకం కింద ఫేజ్-1, 90 రోజుల్లో ఇళ్ల స్థలాలు పంపిణీలో భాగంగా ఇప్పటి వరకు 9వేల 985 మందికి ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేశామన్నారు. ఇళ్ల స్థలాల పంపిణీకి 5వేల 115 మందికి ప్రభుత్వ భూమి, 4870 మందికి భూసేకరణ చేసి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్ఓ ఎవిఎస్ఎస్ మూర్తి, ఏలూరు ఆర్డిఓ కె.పెంచల కిషోర్, డిఆర్డిఏ పీడీ విజయరాజు, ఎంపిపిలు చందన ఉమామహేశ్వరరావు, అడవి వెంకటకృష్ణమోహన్, పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, రామిశెట్టి వివి సత్యనారాయణ, జడ్పిటిసి ముంగర విజయనిర్మల, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి.సాల్మన్ రాజు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వై.రామకృష్ణ, డియంహెచ్ఓ డా. డి.ఆశ, వివిధ శాఖల అధికారులు, కైకలూరు నియోజకవర్గంలోని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపిటిసి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పిన.. మడమ తిప్పిన జగన్

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ కొండ శ్రీను



గోకవరం ప్రజా పాలన: ఆంధ్రప్రదేశ్ వైసీపీ నాయకులు మాట్లాడితే మాటతప్పని జగన్ మడమ తిప్పని జగన్ అంటారు ఒక్కసారి పాదయాత్రలో మాట్లాడిన మాటలు చేసిన వాగ్దానాలు విజువల్స్ తెప్పించుకుని చూడండి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ కొండ శ్రీను అన్నారు ఎందుకనగా పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానన్నారు ఇప్పటివరకు చేయలేదు ఇది మాట తప్పడం కాదా 25 మంది ఎంపీలు ఇవ్వండి కేంద్ర ప్రభుత్వం మెడలో ఉంచి ప్రత్యేక హెూదా తెస్తానన్నారు ఇప్పటివరకు తేలేదు ఇది మడమ తిప్పడం కాదా ప్రతి మీటింగ్ లోను గత తెలుగుదేశం ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంచింది కరెంట్ బిల్లు పట్టుకుంటే చాక్ పడుతుంది మనందరి ప్రభుత్వం వస్తుంది కరెంట్ బిల్లు పూర్తిగా తగ్గిచేస్తానని అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది సార్లు కరెంట్ బిల్లు పెంచడం మాట తప్పడం కాదా ఆంధ్రప్రదేశ్కు జీవనాడైనటువంటి పోలవరం ప్రాజెక్టు చంద్రబాబు నాయుడు కమిషన్ కోసం తీసుకున్నాడు మన ప్రభుత్వం వస్తుంది అది వెంటనే పూర్తి చేస్తామని 2021 2022 కానీ 2023 కానీ ఇప్పుడు వరకు పూర్తి చేయలేదు దాని ఎత్తి తగ్గించే ప్రయత్నం చేశారు ఇది మాట తప్పడం కాదా మేము అధికారంలో ఒక రాగానే పోలవరం నిర్వాసితులకు 10 లక్షల రూ.లు ఇస్తానన్నారు ఇప్పటివరకు చాలామందికి ఇవ్వలేదు ఇది మాట తప్పడం కాదా ఆర్టీసీ చార్జీలు పెంచారు ఇది మాట తప్పడం కాదా పేద ప్రజలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ తీసేసి నెల రోజుల్లో రాజన్న అన్న క్యాంటీన్ పెడదామని అన్నారు ఇప్పటివరకు పెట్టలేదు ఇది మాట తప్పడం కదా ప్రతి ఆడపడుచుకి స్థలం లేని వారికి ఇండ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టి రిజిస్ట్రేషన్ చేయించి మరి ఇస్తానన్నారు ఇవాళ్టికి చాలామందికి ఇల్లు లేవు స్థలాలు లేవు కొంతమందికైతే హామీ పత్రాలు ఇచ్చారు వాళ్లకు స్థలం చూపిస్తానని పరిస్థితి ఎస్సీ ఎస్టీ సబ్ప్లాన్ నిధులు దారి మళ్ళించారు ఇది మాట తప్పడం కాదా ఒకసారి ఆలోచించుకోవాలి ఇప్పటికైనా ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చిన వాగ్దానాలు అన్ని పైన తెలిపిన వాగ్దానాలన్నీ వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండ శ్రీను ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాడు

## ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



నూజివీడు, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్లలో కేక్ కట్ చేసి అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు బర్మా ఫణి బాబు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి వచ్చి సినీ పరిశ్రమను ఏలి మెగాస్టార్ గా ఎదిగిన చిరంజీవి జీవిత గాధ, అనుక్షణం చేసిన పోరాటపటిమా అందరికీ ఆదర్శనీయమన్నారు. నేడు మెగా ఫ్యామిలీ నుండి తరతరాలు హీరోలను, వివిధ రంగాలలోని నిష్ణాతులను అందించిన ఘనత చిరంజీవికి దక్కుతుందన్నారు. బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్, ఆక్సిజన్ బ్యాంక్ లతో ఎన్నో రకాలుగా సామాజిక సేవా కార్యక్రమాలను అందించి సేవల లోనూ మెగాస్టార్ గా చిరంజీవి ఫ్యామిలీ రుజువు చేస్తుందన్నారు. చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు వారి బాటలోనే సేవా కార్యక్రమాల పట్ల ముందడుగు వేయాలన్నారు. జై చిరంజీవ జై జై చిరంజీవ వంటి నినాదాలు చేశారు. పట్టణంలో యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులు, గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## కూనపరెడ్డి అవినాష్ నాయుడు ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



బాపట్ల జిల్లా ప్రజపాలన 22: వైసిపి నాయకుడు కూనపరెడ్డి అవినాష్ నాయుడు స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాపట్ల శ్రీనివాస్ మహల్ థియేటర్లలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విషెస్ తెలుపుతూ కూనప రెడ్డి అవినాష్ నాయుడు కుమారుడు కూనపు రెడ్డి సాయి చేత కేక్ కటింగ్ చేయడం జరిగింది, నిండు నూరేళ్లు సినీ రంగంలో ప్రజల అభిమానులు పొందుతూ ఉండాలని ఆశిస్తూ ఈరోజు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా బాపట్లలో ఉన్న యువకులకు, మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు ప్రతి ఒక్కరికి భోళా శంకర్ సినిమా టికెట్లు ఫ్రీగా ఇవ్వడం జరిగింది మెగాస్టార్ చిరంజీవి అభిమానులు, ఫ్యాన్స్ అందరూ సంతోషంతో ఈ వేడుకలు జరుపుకుంటున్నారు మెగాస్టార్ చిరంజీవి అభిమానులు కూనపు రెడ్డి అవినాష్ నాయుడు, కూనపు రెడ్డి సాయి, ఆంజనీష్, పేతురు బాబు, సతీష్, తిరుపతిరావు, శివ, అనీలు, ఏసుబాబు, శ్యామ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ధ్వని కాలుష్యం పై అవగాహన కల్పిస్తున్న పట్టణ సీఐ పి.కృష్ణయ్య



బాపట్ల జిల్లా ప్రజపాలన 22: బాపట్ల పట్నంలో ధ్వని కాలుష్యం లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా డీజే బాక్సులు గాని ,తప్పెట్లు గాని, మైకు శబ్దాలుగాని, ధ్వని కాలుష్యం పై దేవాలయాలు,మసీదు, చర్చ్ మతపెద్దలకు పట్టణ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎలాంటి ధ్వని శబ్దాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉండాలని బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో అవగాహన కల్పిస్తున్న పట్టణ సీఐ కృష్ణయ్య. ఎస్సై రఫీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 23, ఆగష్టు 2023

# మన 'తోటి' కళా ప్రతిభ!

వెడ్మశంకర్ ఆగస్ట్ 19న తెలుగు విశ్వవిద్యాలయం ప్రకటించిన 'ప్రతిభా పురస్కార' గ్రహీతల్లో ఒకరిగా నిలిచారు. ఈ వార్త చూసి చాలా సంతోషమేసింది. ఎందుకంటే, ఇంతకు ముందు పురస్కార గ్రహీతల పేర్లన్నీ ఉన్నత వర్గాల పండితులవి మాత్రమే కనిపించేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతనే ఇద్దరు ఆదివాసులకు పద్మశ్రీ పురస్కారాలు లభించాయి. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో అత్యున్నతమైన 'ప్రతిభా పురస్కారం' ఒక ఆదివాసీ కళాకారుడు, అందునా ఆదిమ జాతి (పర్టిక్యులర్లీ వల్నరెబుల్ ట్రైబల్ గ్రూప్)కి చెందిన కళాకారుడికి లభించడం ఆశ్చర్యానందాలకు గురి చేసింది. ఈ నేపథ్యంలో ఆ కళాకారుడి కళ అంతరించిపోయే దశలో ఉంది కాబట్టి దాని గురించి కొంతైనా తెలుసుకుందాం. భారతదేశంలో ఉన్న 720 గిరిజన జాతుల్లో అతి పెద్దదైన గోండుల ఆశ్రిత కులం 'తోటి'. తోటీలు గిరిజనుల్లో కూడా ఇంకా ప్రాథమిక జీవనం కొనసాగిస్తున్న ఆదిమ జాతికి చెందిన గిరిజనులు. వీరు వీణ వంటి సంగీత పరికరం కీక్రి లేదా కింగ్రిని వాయిస్తూ గోండుల సృష్టి, వంశ పురాణాలను గానం చేస్తారు. ప్రధాన కథా గాయకునికి సహాయకులుగా డమరుకం వంటి వాయిద్యం (డప్కి), చిటికెలు వాయించే వంతలుంటారు. ఒక్కోసారి ఈ వంతలుగా మహిళలు కూడా ఉంటారు. గోండులు, వారి సహచరులైన కోలామ్‌లు, నాయకపోడ్ గిరిజనుల ఇళ్ళకు, గ్రామాలకు ఈ తోటి కళాకారులు బృందాలుగా పోయి వారి శుభ, అశుభ కార్యాల సందర్భాలలో రాత్రిళ్ళు, పగళ్ళు వారి గోత్ర/వంశ చరిత్రలను కీర్తిస్తారు. కాబట్టి వీరిని 'బిర్ద్ గోండులు' అని కూడా పిలుస్తారు. కాలం కాకుంటే (వర్షాలు పడకుంటే) కూడా ఈ తోటీల చేత కథలు చెప్పించుకుంటే వర్షాలు పడి పంటలు పండుతాయన్న నమ్మకం ఉంది. ఇంట్లో మంచి జరగాలనుకునేవారు తమ వంశ చరిత్ర (బీడి పాట)ను పాడించుకుంటారు. గ్రామస్తులందరూ అయితే సదర్ బీడి (అన్ని వంశాల పుట్టుక) పాటను పాడించుకుంటారు. ఎవరైనా చనిపోతే వారి చేత 'సాన' పాట పాడిస్తారు. పాడి పంటలు సమృద్ధిగా లభించాలని 'అన్నో రాణి కథ' పాట పాడిస్తారు. గోండ్-కోలామ్ సమాజం దేవుడికి కృతజ్ఞతగా దీపావళి పండుగ సందర్భంలో జరుపుకునే 'దండారి' నృత్య పండుగ సమయంలో 'దండారి' పాటను పాడిస్తారు. ఈ అన్ని పాటలను రోజుల తరబడి గానం చేసే ఒకే ఒక 'తోటి' కళాకారుడు వెడ్మ శంకర్. వెడ్మ శంకర్ తన పెద్దనాన్న కొడుకైన శ్రీ వెడ్మ రాము బృందంలో వంతగా ఉండి ఆయనతో కలిసి తిరుగుతూ ఈ పాటలను నేర్చుకున్నాడు. వెడ్మ రాము గిరిజన పోరాట యోధుడు కుమ్రం భీమ్‌తో కూడా కొంతకాలం పని చేశాడట. 1980లో లండన్‌కు చెందిన మైఖేల్ యోర్క్ అనే పరిశోధకుడు కుమ్రం భీమ్ అసిఫాబాద్ జిల్లాలోని గిన్నెధరిలో రాజ్ గోండుల సంప్రదాయ సృష్టి పురాణాలను రికార్డ్ చేయడానికి వెడ్మ రాముని పిలిపించుకున్నాడు. వెడ్మ రాము పాట ఐదు రోజులు కొనసాగడం చూసి యోర్క్ ఆశ్చర్యపోయి, 'రాజ్ గోండుల వద్ద బాగా అభివృద్ధి చెందిన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం లేకపోవచ్చు గానీ, భారతదేశపు ఆదివాసీల్లో ఉన్న అతి సమృద్ధమైన మౌఖిక సంప్రదాయాలూ, సంస్కృతుల్లో రాజ్ గోండులది కూడా ముఖ్యమైనదని నాకు తెలిసి వచ్చింది' అని రాశాడు. అంత సుదీర్ఘమైన, ఉత్కృష్టమైన రచనను ఎలా గుర్తు పెట్టుకుంటారని వెడ్మ రామును అడిగితే, ఆయన దాదాపు 125 గులకరాళ్ళను నేల మీద మూడు ఆయామాల్లో (ఒక ఘన రూపంలో) పేర్చి వర్ణిస్తూ తన జ్ఞాపక సహాయకారి ఇదేనని వివరించాడట. అది విని, 'ఇంత నిశితమైన పద్ధతి ఉండటం నా శాస్త్రీయ పాశ్చాత్య అవగాహనను దిగ్భ్రమకు గురి చేసింది. సంప్రదాయ జ్ఞానంలోనూ, ఎరుకలోనూ మనకు తెలియని లోతూ, సృజనాత్మకతా ఉంటాయని నాకిది గుర్తెరిగేలా చేసింది' అని యోర్క్ రాశాడు. ఇంతకీ వెడ్మ రాము గాని, ఆయన పూర్వపు కళాకారులు గాని తమ జ్ఞాపక సహాయకారిగా 125 రాళ్ళను ఎలా పొందుపేర్చుకునేవారంటే- మొదటి రాళ్ళ పోగు నిరంకార్ (నిరాకారు దైవం) గురించి, చివరి మూడో రాళ్ళ పోగు ఆత్మ – అనాత్మ గురించి చెప్పడానికి కాగా మధ్య రాళ్ళ పోగులో ఐదు అంతస్తులుండేవి. మొదటి అంతస్థులో వరుసగా చీకటి, శివుడు, ఈశ్వరుడు, రుద్రుడు, విష్ణు, పరబ్రహ్మ ఉద్భవించి తమ తమ ఘనకార్యాలను చేసిన విధానం వర్ణించబడేది. ఈ కథనం ద్వారా శివుడు, ఈశ్వరుడు, రుద్రుడు ఒకరు కాదు, ఒకరి తరువాత ఒకరు పరిణమించిన ముగ్గురని, ఈ పరిణామ కథనం వైదిక సాహిత్యంలోనూ కనిపిస్తుందనే ఆసక్తికరమైన అంశాలు తెలుస్తాయి. రెండవ అంతస్తుకు చెందిన రాళ్ళ సహాయంతో వరుసగా మహతు, అంబీజ్ (శుక్రకణం), యంబీజ్ (రక్తం), రంబీజ్ (పాదాలు), వంబీజ్ (మూలుగు), లంబీజ్ (మెదడు) ఎలా పరిణామం చెందాయనే అంశాలు ఈనాటి శాస్త్రీయ పద్ధతిలో చెప్పబడేవి. మూడవ అంతస్తుకు చెందిన రాళ్ళ సహాయంతో వరుసగా మదంకార్, పరాశక్తి, ఆదిశక్తి, జ్ఞానశక్తి, విచార్ శక్తి, క్రియాశక్తి, జగత్ (ప్రపంచం), విరాట్ (విశ్వం) గురించిన కథాగానం చేసేవారు. నాలుగవ అంతస్తుకు చెందిన రాళ్ళ సహాయంతో వరుసగా పంచ తన్మాతల్ (పంచ మానవ ధాతువులు), శబ్ద్, స్పర్శ్, రూప్, రస్, రక్తం గురించి వివరించేవారు. ఐదవ అంతస్తుకు చెందిన రాళ్ళ సహాయంతో వరుసగా పంచ తన్భూతల్, ఆకాశ్ / సునీల, వడి (వాయు), అగ్ని, తడ్మి, జల్, ధర్త్రిలు పొందిన పరిణామక్రమాన్ని గురించి వర్ణించేవారు. పైన ప్రస్తావించిన 35 పదాంశాలను జాగ్రత్తగా గమనించినట్లైతే పండితులు కూడా ఆదివాసీలు, ప్రత్యేకించి తోటీల పురాణ పరిజ్ఞానం ఇంత విశిష్టమైనదా అని అవాక్కు అవుతారు. అలాంటి విశిష్ట పరిజ్ఞానం ఇటీవలి కాలంలో ముంచుకొచ్చిన ప్రపంచీకరణ ప్రభావంలో పడి విస్మృతికి గురవుతున్నది. ఉన్నంతలో ఇప్పటికైనా ఇంతటి విశిష్టమైన సృష్టి – మానవ పరిణామ చరిత్రను వీలైనంత సమగ్రంగా కథాగానం చేయగల ఒకే ఒక కళాకారుడు వెడ్మ శంకర్.కుమ్రం భీమ్ నుంచి స్ఫూర్తి పొందిన తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 2014లో భీమ్ 75వ వర్ధంతి ఉత్సవాలలో పాల్గొని ఆయన అమరస్థలి అయిన జోడేఘాట్ గడ్డ మీదనే కుమ్రం భీమ్ స్మారక మ్యూజియం కట్టిస్తామని ప్రకటించారు. తరువాత 2016 నాటికి మ్యూజియం నిర్మాణం పూర్తయింది. మ్యూజియంలోని గ్యాలరీలలో కళా ఖండాలు ప్రదర్శించే బాధ్యత ఈ వ్యాస రచయితనైన నాకు అప్పజెప్పారు (నేను సంబంధిత అధికారిని కాబట్టి). ఆ నేపథ్యంలో నేను మునుపటి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో నెల్లాళ్లు తిరిగి వస్తుసేకరణ చేశాను. ఆ సందర్భంలోనే వెడ్మ రాము గురించి తెలిసి ఆయన వారసులు, బంధువులను కలిసి, వారి కళను గురించి ప్రాథమిక అధ్యయనం చేసి, నిర్ధారించుకుని వెడ్మ రాము స్మారకాలను, కీక్రి, కాలికొమ్, డప్కి తదితర సంగీత పరికరాలను కుమ్రం భీమ్ మ్యూజియంలో ప్రదర్శనకు పెట్టడం జరిగింది. అది మొదలు వెడ్మ శంకర్ బృందాన్ని అనేక అధికారిక సందర్భాలలో ఆహ్వానించి ప్రదర్శనలిప్పించడం జరిగింది. అనంతర కాలంలో తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ ఆధ్వర్యంలో వెడ్మ శంకర్ కళను వీడియో రికార్డ్ చేశారు. అయితే శంకర్ కళను ఇంకా అక్షరబద్ధం / గ్రంథస్థం చేయవలసిన పని ఎదురు చూస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో వెడ్మ శంకర్ ప్రతిభను గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయం 2021 సంవత్సరానికి గాను 'ప్రతిభా పురస్కారం' ప్రకటించడం అనేది మన ఆది(మ) కళను మనం గౌరవించుకుంటున్నట్లే.

# తొలగని వలస దోపిడీ



ఆ విధంగా దేశీయ మార్కెట్‌లో విదేశీ సరుకుల పోటీని తట్టుకుని నిలదొక్కుకోలేని పరిస్థితి ఒక పక్క, అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ ఫలితంగా తమ దేశాల శ్రామికుల వేతనాలను తగ్గించవలసిన పరిస్థితి ఇంకోవక్క ఏర్పడ్డాయి. అందువలన ఈ దేశాలు అభివృద్ధికి నోచుకోకుండా, నిరుపేదరికంలో కూరుకుపోయాయి. సామ్రాజ్యవాదులకి ప్రజాస్వామ్యం మీద నిజమైన ప్రేమ లేదని, కేవలం తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం కోసం అవసరం వచ్చినప్పుడు మాత్రమే ఆ పదాన్ని ఉపయోగిస్తారని దీనిని బట్టి చెప్పవచ్చు.ఆ ప్రాంతంలో యురేనియం నిల్వలు అపారంగా ఉన్నాయి. ఫ్రాన్స్‌లో విద్యుత్తు ఉత్పత్తి ఎక్కువగా అణు విద్యుత్ ప్లాంట్లలో జరుగుతుంది. వాటికి యురేనియం ముడిపదార్థం కావాలి. దానిని కొల్లగొట్టడానికి సహకరించి, ఆ క్రమంలో సంపాదించిన అపార ధనాన్ని ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు చేయడానికి వెదజల్లి అధికారం తిరిగి సంపాదించుకుంటున్న దేశాధినేతలు వాళ్ళు. "ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికైన" ఈ ప్రభుత్వాలకు విస్తృత ప్రజానీకపు మద్దతు ఏ మాత్రమూ లేదు. గతంలో సామ్రాజ్యవాదుల పీడనలో ఉండిన దేశాలు ఆ వలస పాలన అంతమయ్యాక తమ తమ దేశాల్లో వలస దోపిడీకి ముగింపు పలికేందుకు వీలుగా ఆ యా దేశాల ఆర్థిక వ్యవస్థలను, సహజ వనరులను ప్రభుత్వ నియంత్రణలో నిర్వహించే విధానాలను అనుసరించాయి. ఆ క్రమంలో సామ్రాజ్యవాద దేశాలు తమ ఖనిజ సంపదను, ఇతర సహజ వనరులను కొల్లగొట్టే వీలు లేకుండా చేశాయి. స్వదేశాలలో పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి వీలుగా బహుళజాతి సంస్థల ప్రవేశాన్ని నియంత్రించే రక్షణ విధానాలను అనుసరించాయి. ఇప్పుడు నయా ఉదారవాద విధానాలను తీసుకువచ్చి మళ్ళీ తమ ఆర్థిక, పారిశ్రామిక ఆధిపత్యాన్ని ఆ పాత వలస దేశాల మీద నెలకొల్పడానికి సామ్రాజ్యవాద దేశాలు పూనుకుంటున్నాయి.ఐతే వలస పాలన నుండి విముక్తి పొందినవ్పటికీ, సామ్రాజ్యవాద దోపిడీ నుండి పూర్తిగా విముక్తి సాధించలేకపోయిన దేశాలు కొన్ని ఉన్నాయి. పశ్చిమ ఆఫ్రికా ఖండంలో ఫ్రెంచి సామ్రాజ్యవాదుల ఆధిపత్యం కింద వలసలుగా ఉండిన దేశాలు ఈ కోవకి చెందుతాయి. ఆ దేశాలలో పాలకుల స్థానంలోకి స్థానికులతో ఏర్పడిన ప్రభుత్వాలు వచ్చినా, ఆ కొత్త పాలకులు తమ తమ ఆర్థిక వ్యవస్థలపై ఫ్రెంచి ఆధిపత్యాన్ని తొలగించలేకపోయాయి. దాని ఫలితంగా కనీసం తాత్కాలికంగానైనా ఫ్రెంచి సామ్రాజ్యవాద దోపిడీని నిలవరించలేకపోయాయి.ఆ దేశాలలో ఫ్రెంచి సైన్యాలు తమ స్థావరాలను యథాతథంగా కొనసాగిస్తూ వచ్చాయి. ఆ దేశాలు ఫ్రెంచి కరెన్సీ వ్యవస్థ తోనే ముడిపడి వున్నాయి. ప్రత్యేకంగా వలస దేశాల మీద పెత్తనం కొనసాగించడానికి 1945లో సిఎఫ్ఎ ఫ్రాంక్ అనే కరెన్సీని ఫ్రాన్స్ ప్రవేశపెట్టింది. ఆ తర్వాత ఫ్రెంచి కరెన్సీ యూరోతో అనుసంధానం అయిన తర్వాత ఈ దేశాల ఆర్థిక నిర్వహణ కూడా యూరోతో ముడిపడిపోయింది. ఈ సిఎఫ్ఎ ఫ్రాంక్ మారకపు విలువను వాస్తవానికన్నా ఎక్కువగా నిర్ధారించారు. ఆ విధంగా నిర్ణయించడం ఫలితంగా ఆ పశ్చిమ ఆఫ్రికా ప్రాంత దేశాలలో ఉన్న పరిశ్రమలు కొనసాగలేక మూతబడి పోయాయి. ఫలితంగా నిరుద్యోగం ప్రబలింది (తూర్పు జర్మనీ పశ్చిమ జర్మనీతో విలీనం అయినప్పుడు కూడా ఇదే విధంగా జరిగింది. తూర్పు జర్మనీలో అనేక పరిశ్రమలు మూతబడ్డాయి.). ఇలా ఎందుకు జరిగింది? ఆ దేశంలో ఉత్పత్తి అయిన సరుకును కొనడానికి ఎక్కువ ధరను చెల్లించాల్సి వచ్చింది. అదే సరుకును ఫ్రాన్స్ నుండి దిగుమతి చేసుకుంటే చవకగా లభించింది. దాంతో స్థానిక పరిశ్రమలు నిలదొక్కుకోలేకపోయాయి. అదే సమయంలో ఆ దేశాలలో లభించే ముడిసరుకులు, వ్యవసాయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మేటప్పుడు ఆ మార్కెట్‌లో ఉండే పోటీకి అనుగుణంగా తమ సరుకుల ధరలను సవరించుకోవలసి వచ్చింది. అందువలన తమ దేశాల్లో కూలీలకు ఇచ్చే వేతనాలను కుదించవలసి వచ్చింది. ఆ విధంగా దేశీయ మార్కెట్‌లో విదేశీ సరుకుల పోటీని తట్టుకుని నిలదొక్కుకోలేని పరిస్థితి ఒక పక్క, అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ ఫలితంగా తమ దేశాల శ్రామికుల వేతనాలను తగ్గించవలసిన పరిస్థితి ఇంకోవక్క ఏర్పడ్డాయి. అందువలన ఈ దేశాలు అభివృద్ధికి నోచుకోకుండా, నిరుపేదరికంలో కూరుకుపోయాయి. అంతే కాదు. ఈ దేశాలు తమ విదేశీ మారకపు నిల్వలలో అత్యధిక భాగాన్ని (కనీసం 50 శాతాన్ని) ఫ్రాన్స్‌లో దాచుకున్నాయి. దాని ఫలితంగా ఫ్రాన్స్ దేశపు విదేశీ మారకపు నిల్వలు అపారంగా పెరిగాయి. ఆ నిల్వల విలువలు తగ్గిపోకుండా ఉండాలంటే ఈ దేశాల కరెన్సీలు ఫ్రెంచి కరెన్సీతో మారకం ఒక స్థిరమైన రేటులో కొనసాగించాలి. అలా కొనసాగాలంటే ఆ దేశాల ద్రవ్య విధానాలు ఫ్రెంచి దేశపు ద్రవ్య విధానంతో ముడిపడి వుండాలి. దాని ఫలితంగా తమ దేశాలలో ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసే విధానాలను అమలు చేయలేని నిస్సహాయ స్థితిలో పశ్చిమ ఆఫ్రికా దేశాలు పడిపోయాయి. పశ్చిమ ఆఫ్రికా దేశాలపై ఈ విధమైన ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ఫ్రాన్స్ ప్రభుత్వం నానా రకాల వికృత చర్యలకూ పూనుకుంది. తమకు అనుకూలంగా ఉండే ప్రభుత్వాలు ఏర్పడడం కోసం కొన్ని దేశాలలో ప్రజాస్వామ్యం ముసుగులో ఎన్నికల రిగ్గింగ్‌కు పాల్పడింది. మరికొన్ని దేశాలలో కుట్రల ద్వారా ప్రభుత్వాలను కూలదోసింది. మరికొన్ని చోట్ల అధినేతలను హత్య చేయించింది. ఈ విధమైన చర్యలలో మనకి కొట్టవచ్చినట్టు కనిపించే ఉదంతం 1983లో బుర్కినా ఫాసో లో జరిగింది. థామస్ సంకారా అనే సైన్యాధికారి, మార్క్సిస్ట్ విప్లవకారుడు, ఆఫ్రికా దేశాలన్నింటి మధ్యా ఐక్యత నెలకొల్పాలని వాంఛించినవాడు బుర్కినా ఫాసోలో 1983లో అధికారానికి వచ్చాడు. వెంటనే తన దేశం నుండి ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చేయాలని ఆదేశించాడు. కాని కొద్ది రోజుల్లోనే అతనిని హత్య చేశారు. థామస్ సంకారాకు సన్నిహితులుగా ఉండినవారితోనే అతడిని హత్య చేయించారు. ఆ హత్యకు సూత్రధారిగా ఉండినవాడు ఫ్రెంచి సామ్రాజ్యవాదుల ఏజంట్. అతగాడే ఆ తర్వాత దేశాధ్యక్షుడయ్యాడు. ఆ తర్వాత పశ్చిమ ఆఫ్రికా దేశాల మధ్య ఆర్థిక సహకారం కోసం ఎకనామిక్ కమ్యూనిటీ ఆఫ్ వెస్ట్ ఆఫ్రికన్ స్టేట్స్ (ఇకోవాస్) అనే సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ నిజానికి సామ్రాజ్యవాదులకు అనుకూలంగా వ్యవహరించే నాయకులతో ఏర్పడింది. ఈ సంస్థ ద్వారా అన్ని పశ్చిమ ఆఫ్రికా దేశాలమీదా ఫ్రాన్స్ తన ఆధిపత్యాన్ని కొనసాగించగలుగుతోంది. ఈ ఆధిపత్యాన్ని ఎదిరించినందుకే థామస్ సంకారా హత్యగావించబడ్డాడు. కాని పశ్చిమ ఆఫ్రికా దేశాల ప్రజలకు అతడు ఆరాధ్యుడుగా నిలిచాడు. ఐతే ఇటీవల ఆ పశ్చిమ ఆఫ్రికా దేశాలలో కొన్నింటిలో సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలు తలెత్తుతున్నాయి. గినీ, మాలి, చాద్, బుర్కినా ఫాసో వంటి దేశాల్లో ఇప్పుడు సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే ప్రభుత్వాలు వచ్చాయి. తమ దేశాలనుండి ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చేయాలని గత రెండు, మూడేళ్ళుగా పట్టుబడుతున్నాయి. మాలిలో ఆ సైన్యాలను వెళ్ళగొట్టడంలో జయప్రదం అయ్యాయి. ఈ దేశాల లిస్టులో తాజాగా నైగర్ చేరింది. ఈ దేశాలలో ప్రభుత్వాలన్నీ కుట్రల ద్వారా అంతకు ముందున్న సామ్రాజ్యవాద అనుకూల ప్రభుత్వాలను కూలదోసి అధికారానికి వచ్చినవే. నైగర్ లో ఎన్నికైన ప్రభుత్వాన్ని కుట్ర ద్వారా కూలదోసి సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రభుత్వం వచ్చింది. దీంతో సామ్రాజ్యవాద దేశాలన్నీ తప్పుడు ప్రచారాన్ని మొదలుబెట్టాయి. తమ ఆధిపత్యాన్ని వ్యతిరేకించి వచ్చిన కొత్త ప్రభుత్వాలన్నీ ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభుత్వాలే అన్న ప్రచారం చేస్తున్నాయి. అదే గతంలో తమకు అనుకూలంగా ప్రభుత్వాలు ఏర్పరచడం కోసం సాగించిన కుట్రల విషయంలో ఏనాడూ నోరు విప్పలేదు. నైగర్ ఉదంతం సామ్రాజ్యవాదుల రెండు నాల్కల ధోరణిని స్పష్టంగా చూపిస్తుంది. ఇక్కడ ఎన్నికైన దేశాధ్యక్షుడు బెజూమ్ సామ్రాజ్యవాదానికి పూర్తిగా అనుకూలుడు. ఎంత దాకా పోయాడంటే తన దేశంలో ఉన్న ఫ్రెంచి సైన్యాల సంఖ్యను ఇంకా పెంచాలని కోరాడు! దాంతో అతడికి సెక్యూరిటీగా ఉండిన వారినే ఉపయోగించి నైగర్ దేశం సైన్యంలోని ఉన్నతాధికారుల బృందం బెజూమ్‌ను పదవి నుండి తప్పించి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. అమెరికా దేశపు దేశాంగ సహాయ మంత్రిగా (డెప్యూటీ సెక్రటరీ ఆఫ్ స్టేట్) ఉన్న విక్టోరియా న్యూలాండ్ స్వయంగా నైగర్ పోయి అక్కడ కుట్రదారులలో ముఖ్యుల్ని కలుసుకుని మళ్ళీ బెజూమ్ ను దేశాధ్యక్షుడిగా తీసుకురావాలని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని(!) కోరారు. ఇదే విక్టోరియా న్యూలాండ్ 2014లో ఎన్నికైన విక్టర్ యానుకోవిచ్ ప్రభుత్వాన్ని అధికారాన్నుంచి తప్పించడానికి పన్నిన కుట్రకు సూత్రధారిగా వ్యవహరించారు. ఆ తర్వాత అక్కడ అమెరికా అనుకూల ప్రభుత్వం ఏర్పడడం ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధానికి ఏ విధంగా దారితీసిందో మనం చూస్తున్నాం. సామ్రాజ్యవాదులకి ప్రజాస్వామ్యం మీద నిజమైన ప్రేమ లేదని, కేవలం తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం కోసం అవసరం వచ్చినప్పుడు మాత్రమే ఆ పదాన్ని ఉపయోగిస్తారని దీనిని బట్టి చెప్పవచ్చు. ఏదైనప్పటికీ కుట్రల ద్వారా ప్రభుత్వాలను ఏర్పరచడం అభ్యంతరకరమే కదా అని వాదించవచ్చు. కాని పశ్చిమ ఆఫ్రికా లోని చాలా మంది ప్రభుత్వ నేతలు ఫ్రెంచి ప్రభుత్వంతో, ఫ్రెంచి పెట్టుబడిదారీ వర్గంతో కుమ్మక్కై, తమ దేశాలలో ఉన్న అపారమైన సహజవనరుల నిల్వలను ఫ్రాన్స్ కొల్లగొట్టడానికి సహకరిస్తూ ఆ క్రమంలో స్వంతంగా ఆస్తులను విపరీతంగా పోగేసుకున్నారు. ఆ ప్రాంతంలో యురేనియం నిల్వలు అపారంగా ఉన్నాయి. ఫ్రాన్స్‌లో విద్యుత్తు ఉత్పత్తి ఎక్కువగా అణువిద్యుత్ ప్లాంట్లలో జరుగుతుంది. వాటికి యురేనియం ముడిపదార్థం కావాలి. దానిని కొల్లగొట్టడానికి సహకరించి, ఆ క్రమంలో సంపాదించిన అపార ధనాన్ని ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు చేయడానికి వెదజల్లి అధికారం తిరిగి సంపాదించుకుంటున్న దేశాధినేతలు వాళ్ళు. "ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికైన" ఈ ప్రభుత్వాలకు విస్తృత ప్రజానీకపు మద్దతు ఏ మాత్రమూ లేదు. అవినీతి పద్ధతుల్లో అవినీతిపరులైన వ్యక్తులు ఎన్నికలను తారుమారు చేయడం ద్వారా అధికారంలోకి రాగలిగారే తప్ప ప్రజాభిమానం పొందడం ద్వారా కాదు. మరో పక్క అక్కడి దేశాల సైన్యాలలో విప్లవకర భావాలుగలవారు, దేశభక్తులు గణనీయంగా ఉన్నారు. వారి సారథ్యంలో నైగర్‌లో జరిగిన "కుట్ర"కు దేశ ప్రజల నుండి విశేషమైన మద్దతు లభించింది. చివరికి పశ్చిమ దేశాల మీడియా నిర్వహించిన సర్వే కూడా నైగర్ ప్రజల్లో అత్యధిక శాతం ఫ్రెంచి సైన్యాలను వెళ్ళగొట్టాలనే అభిప్రాయాన్ని బలంగా సమర్థిస్తున్నారని తేల్చి చెప్పింది.ఎన్నికల్లో మితిమీరిన అవినీతి పద్ధతులకు పాల్పడడం ప్రస్తుతం నైజీరియాలో మనకి కనిపిస్తోంది. అక్కడ దేశాధ్యక్షుడిగా ఉన్న బోలా టినుబు మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు, హవాలా లావాదేవీలకు సహకరించి ఆ క్రమంలో విపరీతంగా సంపాదించుకున్నాడు. అతగాడు అమెరికాలో ఉన్న కాలంలో ఆ అక్రమ వ్యాపారస్తులతో సంబంధాలు ఏర్పడ్డాయి. నైజీరియాకు తిరిగి వచ్చాక అక్కడి రాజకీయ నాయకులందరిలో తానే అత్యంత సంపన్నుడనని తెలుసుకుని, ఎన్నికల బరిలోకి దిగి డబ్బుతో ఓట్లు కొని దేశాధ్యక్షుడయ్యాడు. నైజీరియాలోని అమెరికన్ దౌత్య కార్యాలయంతో అనునిత్యం సంప్రదింపుల్లో ఉంటాడు. పొరుగుదేశం అయిన నైగర్‌లో కొత్త ప్రభుత్వం (సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే ప్రభుత్వం) ఏర్పడగానే ఏకపక్షంగా ఆ దేశానికి విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని నిర్ణయించాడు. ఇకోవాస్‌కు ఈ బోలా టినుబు ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్నాడు. ఆ పదవిని ఉపయోగించి తక్కిన దేశాలనన్నింటినీ నైగర్‌కు వ్యతిరేకంగా సమీకరించడానికి పూనుకున్నాడు. నైగర్‌లో బెజూమ్ ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పరచకుంటే తమ సంస్థ సైనిక చర్యకు సైతం పూనుకుంటుందని హెచ్చరించాడు.కాని నైజీరియా లోని పరిస్థితులు ఎంత ఇబ్బందికరంగా ఉన్నాయంటే నైగర్‌లో సైనిక జోక్యం చేసుకోగల స్థితి నైజీరియాకు లేదు. పైగా గినీ, బుర్కినా ఫాసో, మాలి దేశాలు నైగర్‌లో గనుక ఇకోవాస్ జోక్యం చేసుకుంటే తమ దేశాల సైన్యాలు నైగర్ ప్రభుత్వానికి అండగా నిలబడతాయని హెచ్చరించారు. ఈ పరిస్థితి ప్రస్తుతం పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రభుత్వాలకు అనుకూలంగా తయారైంది.ఐనప్పటికీ, బోలా టినుబు, అతడికి అనుకూలంగా ఉన్న కూటమి నైగర్ సరిహద్దుల్లో సైన్యాలను మోహరిస్తున్నాయన్న వార్తలు వినవస్తున్నాయి. అంటే పశ్చిమ ఆఫ్రికాలో యుద్ధ వాతావరణం ఏర్పడుతోందన్నమాట. ఈ యుద్ధం ఒకవేళ జరిగితే అది సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని ప్రతిఘటించే శక్తులకూ, సామ్రాజ్యవాదానికీ మధ్య యుద్ధంగా ఉంటుంది. ఇందులో సామ్రాజ్యవాద దేశాలు ప్రత్యక్షంగా దిగకపోయినా, తమ తొత్తుల ద్వారా పాల్గొంటున్నట్టు గుర్తించాలి. ఇది వలస దోపిడీ నుండి తమ దేశాలను విముక్తి చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను సైనిక పరమైన జోక్యంతో సామ్రాజ్యవాద శక్తులు దెబ్బ తీయడానికి చేస్తున్న కుట్ర. తాము స్వయంగా జోక్యం చేసుకోడం కన్నా తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఇకోవాస్ ద్వారా కార్యం సాధించుకోవాలన్నదే సామ్రాజ్యవాదుల కుట్ర. ఇక్కడ విశేషం ఏమంటే సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న ప్రభుత్వాలు ఇప్పుడు రష్యా సహకారాన్ని కోరుతున్నాయి. గతంలో సోవియట్ యూనియన్‌గా ఉండిన కాలంలో తమ దేశాల్లో జరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలకు ఏ విధమైన సహకారం లభించిందో ఇప్పుడు గుర్తు చేస్తున్నాయి. కాని ఇప్పటి రష్యా వేరు, అప్పటి సోవియట్ యూనియన్ వేరు. అయినప్పటికీ ప్రస్తుతం రష్యా కూడా అమెరికన్ ఆధిపత్యాన్ని ఎదిరించి వ్యవహరిస్తోంది గనుక గత కాలపు పాత్రనే తమ విషయంలో పోషించాలని బుర్కినా ఫాసో, నైగర్ వగైరా దేశాలు అభిలషిస్తున్నాయి.

# శ్రీ పోలక్ష్మమ్మ గుడిలోకి దళితులకు ప్రవేశం కల్పించండి

### వివక్షతకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోండి: సిపిఐ, సిపిఎం డిమాండ్

ప్రజాపాలన న్యూస్ తిరుపతి :తిరుపతి జిల్లా పుత్తూరు మండలం రామకృష్ణాపురం గ్రామంలోని శ్రీ పోలక్ష్మమ్మ అమ్మవారి దేవాలయంలోకి దళితులకు అనుమతి లేదంటూ ఆలయానికి తాళాలు వేయడం జరిగినదని ఇదేమిటని ప్రశ్నిస్తే ఆలయ చైర్మన్, అగ్రవర్ణాలు దురుసుగా ప్రవర్తిస్తున్నారని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నేడు తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ ను కలిసి విన్నవించడం జరిగినది. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ కె. వెంకట్రామిరెడ్డి స్పందిస్తూ ఈరోజు అమ్మవారి జాతరకి అందరితోపాటు దళితులు కూడా దర్శనానికి అవకాశం కల్పించాలని అమ్మవారిని దళితవాడల్లో కూడా ఊరేగించాలని అక్కడ ప్రశాంత వాతావరణం కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కోరారు దీనితో సిపిఐ, సిపిఎం నాయకులు వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు శాంతించి వెనుతిరిగారు. ఈ సందర్భంగా సీపీఐ, సిపిఎం జిల్లా కార్యదర్సులు పి.మురళి, వందవాసి నాగరాజు మాట్లాడుతూ దేవత పోలక్ష్మమ్మ ఆలయంలోకి దళితులకు ప్రవేశం కల్పించాలని, గ్రామ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టుతామని, వివక్షతకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా



ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ, సీపీఐ నగర కార్యదర్శి జె. విశ్వనాద్ వందావాసి నాగరాజు చిన్నం కాలయ
దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బి. నాగభూణం, ఉపాధ్యక్షులు డి మహేష్, కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేష్, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై. నదయ్య, ఆర్.బలరామ్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గడప గడపలో 'చెవిరెడ్డి లక్ష్మీ' ఆత్మీయ పలకరింపు..!



తిరుపతి జిల్లా, ఆగస్టు 22 (ప్రజాపాలన న్యూస్) తిరుపతి రూరల్ మండలం సి గొల్లపల్లి పంచాయతీలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి చేపట్టిన గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమంకు విశేష స్పందన లభించింది. గడప గడపలో మహిళలు కర్పూర హారతులు పట్టి స్వాగతం పలికి తమ మద్దతు తెలిపారు. గత ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు గడచిన 30 ఏళ్లలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులు చేసి చూపారని, ఈ దపా ఆయన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని చెవిరెడ్డి లక్ష్మి గడప గడపలో విజ్ఞప్తి చేశారు. అడగకుండానే అన్నీ ఇస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం వెంటే మేమంతా నడుస్తామని అక్కడి మహిళలు, గ్రామ పెద్దలు మాట ఇచ్చారు. తన నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే చెవిరెడ్డి వంటి నాయకుడు తమకు దొరకడం అదృష్టమని స్థానిక ప్రజలు చెవిరెడ్డి పాలన పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీ కాళహస్తి ఏరియా ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక: బండి చలపతి జిల్లా కార్యదర్శి




ప్రజాపాలన న్యూస్. శ్రీకాళహస్తి : స్థానిక శ్రీ కాళహస్తి లోని ఏఐఎస్ఎఫ్ నేను ఏరియా జనరల్ బాడీ సమావేశం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో చందు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది..ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసి మాట్లాడిన జిల్లా కార్యదర్శి బండి చలపతి ప్రస్తుతం రాష్ట్రము లో అనేక విద్యారంగా సమస్యలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత ఒకలాగా వ్యవహారిస్తుందని పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి జగన్ విద్యార్థులకి అనేక వాగ్దానాలు చేసాడని మరి ముఖ్యం గా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తానని చేపి ఇంత వరకు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిస్కారం చేయలేదని,రాష్ట్రము లో కాలిగా వున్నా ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు... అనంతరం ఏరియా నూతన కమిటీ ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది..ఏరియా అధ్యక్షులు గా గురు ఉపాధ్యక్షులు గా అనిల్,మనోజ్, నరసింహ, అశోక్ ప్రధాన కార్యదర్శి గా సురేష్కార్యనిర్వాహన కార్యదర్శి గా చందు.సహాయ కార్యదర్శి గా కృనల్ సింగ్, పవన్, రాహుల్,కోశాధికారిగా దిలీప్ లను ఏక గ్రీవంగా ప్రకటించడం జరిగింది.. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ శ్రీ కాళహస్తి లోని విద్యరంగా సమస్యల పరిస్కారం కోసం పోరాటలు నిర్వహిస్తామని, సెప్టెంబర్ 3న తిరుపతి లో జరిగే జిల్లా మహాసభ కు శ్రీ కాళహస్తి నుంచి పెద్ద ఎత్తున హాజరుఅవతమని తెలియ చేసారు......

## గంగమ్మ తల్లికి సారే సమర్పించిన శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :రేణిగుంట జాతర సందర్భంగా శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లికి సారే సమర్పించిన స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ వంశపారంపర్య ధర్మకర్త సోల మల్లికార్జున రెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతినారాయణ గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేష్, పట్టణ యువత అధ్యక్షుడు ఎంజీ రాజేష్, తారకరామా నగర్ ఇన్చార్జ్ ఎమ్మెస్సార్, వార్డు మెంబర్లు కార్యకర్తలు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్టకు రూ.51116/- విరాళం ఇచ్చిన మందలపు వెంకటాద్రి బాబు నాయుడు



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ఆగస్టు 22 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలం, ఊట్లవారిపల్లి సమీపాన ఉన్న ఆనందగిరిపై వెలిసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్టకుగాను పాకాల వాస్తవ్యులు మందలపు వెంకటాద్రి బాబు నాయుడు రూ.51116/-(యాభై ఒక్క వేల నూట పదహారు రూపాయలు) విరాళంగా ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో మందలపు వెంకటేష్, బెజవాడ చెంగయ్య నాయుడు, రావిళ్ల మోహన్ పాల్గొన్నారు.

## నరసరావుపేట పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 99% పూర్తి చేశాం

**నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 22 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట పట్టణంలోని గడఎ గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 99% పూర్తి చేశాం మని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు గడపబిగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నరసరావుపేట పట్టణంలోని 11వ వార్డు రెండవ రోజు అనగా రిక్షా సెంటర్ వద్ద నుండి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం స్థానిక పార్టీ నేతలతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభించిన గడపబిగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మాజీ కౌన్సిలర్ ఏలూరు సుబ్బారెడ్డి గారు మరియు వార్డ్ ఇంచార్జ్ స్థానికము రమణారెడ్డి గారి ఆధ్వర్యంలో గడపబిగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని డాక్టర్ గోపిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను వివరించారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందని లబ్ధి దారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ , మరియు సిబ్బంది ఎలక్ట్రికల్ ఏడిఈ, ఏఈ, హౌసింగ్ ఏఈ, సచివాలయ సిబ్బంది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు, వార్డు ఇన్చార్జీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, మహిళా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## దళితులకు ఆలయ ప్రవేశం కల్పించకుండా అడ్డుకున్న దోపిడీ కులాల వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్ట్ చేయాలి



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఆగస్టు 22 (ప్రజాపాలన న్యూస్): పుత్తూరు మండలం గొల్లపల్లి గ్రామంలో పోలక్ష్మమ్మ జాతర సందర్భంగా అదే గ్రామానికి చెందిన దళితులు పొంగళ్ళు పెట్టుకోవడానికి వెళ్ళితే పూజారి మరియు దోపిడికుల పెద్దలు అడ్డుకోవడం , ఆలయ చైర్మన్ శ్రీనివాసుల రెడ్డి దళితుల మధ్య చిచ్చు పెట్టి దళితులను రెండు వర్గాలుగా విభజించి రాజకీయ కుటిల బుద్ధిని ప్రదర్శించి దళితులకు ఆలయ ప్రవేశం లేకుండా గుడికి తాళం వేసి వివక్షతను పాటిస్తున్నారని ఈ దుశ్చర్య పట్ల అధికారులు పాలకులు స్పందించక పోవడం సిగ్గుచేటని దీన్ని ఖండిస్తు దళిత జాతి దిగ్భ్రాంతికి గురైందని ఈ సంఘటన సాక్షాత్తు డిప్యూటీ సీఎం నారాయణస్వామి మరియు మంత్రి రోజా ఇద్దరు ప్రజా ప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తున్నా ఒకరు అగ్రవర్ణాలకు చెందిన రోజా మరొకరు దళిత జాతికి చెందిన డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఎందుకు స్పందించలేదని వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని 77 సంవత్సరాల స్వాతంత్రం వచ్చి గడుస్తున్న ఇలా దళితులను గుడిలోనికి రానీయకుండా చేయడం బాధాకరమని అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బాదురు ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒడిదల రామమూర్తి, గోపి, శంకర్, రామారావు, శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

## మహాశక్తి వైసిపి అవినీతి అక్రమాలు అంతమందించే ఆదిపరాశక్తి అవ్వాలి

**మహిళా సంక్షేమం తెలుగుదేశం తోనే సాధ్యం**

**నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ . చదలవాడ అరవింద బాబు.**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 22 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామం నందు మహాశక్తి కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోనీ గ్రామ ప్రజలకు వివరించిన డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ తెలుగు మహిళల మహాశక్తి కార్యక్రమం వైసీపీ అవినీతి అక్రమాలను అంతమొందించే ఆదిపరాశక్తి అవుతుందన్నారు, రాష్ట్రంలో మహిళల పైన అనుచిత వ్యాఖ్యలు చేసి హత్యాచారాలు చేసిన వైసిపి నాయకుల అధికార మదాన్ని అణచివేయడానికి ప్రతి మహిళా ముందుకు రావాలని పిలుపునిచ్చారు, నందమూరి తారక రామారావు గారు మహిళలకు ఆస్తిలో సమాన వాట చట్టం తెచ్చారని గుర్తు చేశారు, మహిళలను అగ్రగామిగా నిలిపే తెలుగుదేశం పార్టీ విజయంలో తెలుగు మహిళా విభాగం కీలక భూమిక పోషించాలన్నారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట తెలుగు మహిళలు మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తిలో అన్నదానం



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :మెగాస్టార్ శ్రీ చిరంజీవి గారి జన్మదిన సందర్భంగా ఈరోజు శ్రీకాళహస్తి పట్టణ చిరంజీవి గారి అభిమానులు శ్రీ తోట గణేష్, శ్రీ పేటా చంద్ర, శ్రీ పేటా చిరంజీవి గార్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారులి. ఈ అన్నదాన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం లిఇన్చార్జి శ్రీమతి వినుత కోటా గారు పాల్గొన్నారు.లి స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వందలమంది పేద వారికి అన్నదానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యాన్స్ వేణు గోపాల్ ,రవీ, చైత్,కిషోర్,గురవయ్య,ఫాహద్, జనసైనికులు మునిశేఖర్ రెడ్డి తులసి, గోపి, టాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ వెరిఫికేషన్ సజువుగా సాగడం లేదు: మండల టిడిపి నాయకులు



కారంపూడి.. అగస్ట్22...ప్రజాపాలన.. ప్రతినిధి :పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాచర్ల నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మ రెడ్డి ఆదేశాల మేరకు ఓటర్ వెరిఫికేషన్ గురించి వినతిపత్రం అందించారు.కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం కారంపూడి మండలం లో సజావుగా సాగడం లేదు అని బీ ఎల్ ఓ లు గ్రామాల్లో బీ ఎల్ ఏ లను ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమములో భాగస్వాములు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరినా బూత్ లెవల్ అధికారులు ఏకపక్షంగా వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు అని ఫిర్యాదు చేశారు.దీని వలన ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం సక్రమంగా జరగలేదు అని తెలిపారు.దీని పైనా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.ఓట్ల తొలగింపు,చేర్పుల విషయం లో అవక తవకలు పైనా సమగ్ర విచారణ జరపాలని కోరారు.దీని పైన సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు.రేపటి నుంచి ప్రతి బూత్ లో స్వయంగా పర్యవేక్షణ చేసి ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,పట్టణ టీడీపీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ,తండా మస్తాన్ జాని,యూనిట్ ఇంఛార్జి లు కొదాతి ప్రభాకర్,చిరుమామిల్ల శ్రీను,కర్నాటి మహేష్,పంగులూరు లక్ష్మయ్య, బాలూ నాయక్,కాల్వ పేరయ్య,ఎస్పీ ఆర్ కృష్ణ,కాసుల శంకర్,తాతి రెడ్డి,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ సెల్ విభాగంలో సి.ఐ గా పదోన్నతి పొందిన యన్. వెంకటేశ్వరరావుకు ఘన సత్కారం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 22 (ప్రజాపాలన ప్రతినిధి.): చిలకలూరిపేట మండలం లో ఎస్సై గా విధులు నిర్వహించారు. ఆ తరువాత నర్సరావుపేట 1వ పట్టణ ఎస్సై గా పనిచేశారు. పోలీస్ శాఖ ప్రమోషన్లో భాగంగా ఎస్సైగా పని పనిచేస్తూన్నా యన్. వెంకటేశ్వరరావును సీఐగా పదోన్నతి పొంది పల్నాడు జిల్లాకు ఎస్సి,ఎస్టీ సెల్ విభాగానికి సీఐగా నియమితులయ్యారు. ఈ మేరకు నర్సరావు పేట పట్టణ స్టేషన్లో ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి, గిరిజన సాంస్కృతిక,సంప్రదాయాలకు ఉట్టిపడేలా ఉన్న జ్ఞాపికను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్,గౌరవ అధ్యక్షులు బి.చిన్నా నాయక్, కోశాధికారి బి.రాంబాబు నాయక్,విద్యార్థి కన్వీనర్ కె.వాగ్యా నాయక్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## బైకులు ఢీ కొట్టిన సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలు



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్: పూతలపట్టు నాయుడుపేట ప్రధాన రహదారిపై రెండు బైక్లు ఢీ కొట్టి సంఘటనపై మేర్లపాక గ్రామం వద్ద బైకులు ఢీ కొట్టిన సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలు తగిలాయి. ఏర్పేడు మండలం గోపాలపురం గ్రామానికి చెందిన మోహన్ ( 23) అనే వ్యక్తి అతివేగంతో వచ్చి మరో స్కూటర్ను ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మేర్లపాక గ్రామం శంకరయ్య (44) అతని కుమారుడు గణేష్ (18) గణేష్ కు కాలికి తీవ్ర గాయాలయ్యాయి. వారిరువురిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు పోలీసు వారు కేసు నమోదు చేశారు.

## బైకును ఢీకొట్టిన అశోక లేలాండ్ వ్యాన్.. ఇద్దరు మృతి



గోకవరం, ఆగస్టు 21.ప్రజా పాలన: బైకును అశోక లేలాండ్ వ్యాన్ ఢీ కొట్టి బోల్తాపడడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన సోమవారం గోకవరంమండలంలో జరిగింది. దీనికి సంబంధించిన గోకవరం ఎస్ఐ శివ నాగబాబు కథనం ప్రకారం సామర్లకోట కు చెందిన గుమలాపురం శ్రీను (31), మిరియాల నాగు ( 29 ) ఇద్దరు సోమవారం కోరుకొండ మండలం గుమ్ములూరు గ్రామంలో వీరభద్రుని సంబరం నిమిత్తం వెళ్లి హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ పై తిరిగి తిరుమలాయపాలెం గ్రామం మీదుగా వస్తుండగా తిరుమలాయపాలెం గ్రామం శివారు కడేలమ్మ గుడి సమీపంలో వచ్చేసరికి వారికి ఎదురుగా మల్లిశాల వైపు నుండి జామాయిల్ లోడ్ తో వస్తున్న అశోక లేలాండ్ వ్యాన్ మోటార్ సైకిల్ ను ఢీకొట్టి బోల్తా పడిందన్నారు, దీంతో బైకు పై వస్తున్న గుమలాపురం శ్రీను (31), మిరియాల నాగు ( 29 ) ఇద్దరు వ్యాన్ క్రింద పడి సంఘటన స్థలంలోనే మృతి చెందారన్నారు. వ్యాన్ డ్రైవర్, క్లీనర్ కు గాయాలు తగలడంతో వారిని అక్కడ నుండి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గోకవరం ఎస్సై శివ నాగబాబు కేసు నమోదు చేసి, మృతి చెందిన ఇద్దరిని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీకి తరలించినట్లు తెలిపారు.

## పసలపూడికి చెందిన తేతలి త్రినాథ్ రెడ్డి గోకవరంలో మృతి



గోకవరం, ఆగస్టు 21ప్రజా పాలన: ఏజెన్సీ ముఖద్వారం మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న మాతృశ్రీ గుబ్బాలమ్మ గుడి దగ్గర సోమవారం రాయవరం మండలం పసలపూడి గ్రామం ఊటలంకవీధి కి చెందిన తేతలి త్రినాథ్ రెడ్డి ( 72 ) మృతి చెందినట్లు గోకవరం పోలీసులు తెలిపారు.

## సారా కాస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



ఆగిరిపల్లి, ఆగష్టు 22, ప్రజాపాలన ప్రతినిధి: సారా కాస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఆగిరిపల్లి ఎస్ఐ ఎన్ చంటిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి అదేశాలతో నూజివీడు డిఎస్పి ఈ. అశోక్ కుమార్ గౌడ్ పర్యవేక్షణలో నూజివీడు రూరల్ సిఐ ఆర్ అంకబాబు ఆధ్వర్యంలో రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలసి ఆగిరిపల్లి మండలం, వడ్లమాను గ్రామంలో అడవి భూమిలో నాటు సారా కాస్తున్న గండికోట విజయకుమార్, గుర్రం వెంకటేశ్వరరావు అను ఇద్దరిని అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 20 లీటర్ల సారా స్వాధీనపరచుకుని, అక్కడ నాలుగు డ్రమ్ముల్లో ఉన్న 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. సారా తయారీకి వినియోగించే పాత్రలను స్వాధీనపరచుకుని, ఇద్దరు ముద్దాయిలు అదుపులోకి తీసుకొని, వారిపై కేసు నమోదు చేసి, ముద్దాయిలు ఇద్దరిని రిమాండ్ కు నుజివీడు కోర్ట్ నందు హాజరుపర్చినట్లు ఎస్ఐ ఎన్. చంటిబాబు తెలిపారు.

## నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయండి



సత్తెనపల్లి : ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా యంత్రాంగం సమక్షంలో నియోజకవర్గ అభివృద్ధిపై నిర్వహిస్తున్న సమీక్ష – సమావేశాలతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పంపిణీ వేగవంతం కావాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ఇన్చార్జ్ మంత్రి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సమీక్షలో ఆయన స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర జలవనుల శాఖామాత్యులు అంబటి రాంబాబుతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ లో తోటి శివశంకర్ నిర్వహించిన ఈ సమీక్షలో ఇన్చార్జి మంత్రి నాగేశ్వరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలోనూ ఇన్చార్జి మంత్రులు ఈ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. సచివాలయాలు, ఆర్ బి కే లు, వైయస్సార్ క్లినిక్, విద్యా ,వైద్య ఆరోగ్యశాఖలలో చేపట్టిన నాడు– నేడు పథకం, రహదారులు భవనాల శాఖ ,ఇరిగేషన్, గృహ నిర్మాణ శాఖ, విద్యుత్తు జగనన్న , జగనన్న ఇళ్ల స్థలాలు, వన్ టైం సెటిల్మెంట్,, డిస్టిక్ మినరల్ ఫండ్, తదితర అంశాల పైన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పట్టణంలో జిల్లా పరిషత్ కి చెందిన 157/7 సర్వేనెంబర్లు ఒకటి 1.10 ఎకరంలో సుమారు 50 సంవత్సరాలుగా స్థానికులు గృహాలు నిర్మించుకొని ఉన్నారు. వీరికి పట్టాలు అందించేలాగా చర్యలు తీసుకుందామని, ఉమ్మడి జిల్లా పరిషత్ సంబంధించిన శాఖాఅధికారులు,కలెక్టర్ సహకారంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, దేవాదాయ శాఖకు చెందిన 7.83 ఎకరాల స్థలంలోనూ, స్థానికుల గృహాలు నిర్మించుకుని అనుభవిస్తున్నారని వీరి సమస్యను, రాజుపాలెం మండలంలో నిర్మించాల్సిన బీసీ బాలికల ఆశ్రమం పాఠశాల సమస్యను ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమీక్ష సమావేశంలో మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, జెసి శ్యాం ప్రసాద్, ఎస్పీ రవి శంకర్ రెడ్డి, డిఆర్వో వినాయకం ,స్థానిక ఆర్డీవో రాజకుమారి, అన్ని శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడి

**రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతన ఒరవడిని సృష్టించారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 32 వ డివిజన్ 230 వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణితో కలిసి అయోధ్యనగర్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. 271 గడపలను సందర్శించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలపై ప్రజలను ఆరా తీశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల కాలంలో ఈ ప్రాంతం ఎంతగానో మార్పు చెందిందని స్థానికులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణుని దుశ్శాలువలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి నిరంతరం ప్రక్రియగా కొనసాగుతున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. అనంతరం ప్రజలతో మమేకమై గ్రీవెన్స్ స్వీకరించారు. కూలిన సైడ్ డ్రెయిన్ల పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ విభాగానికి సూచించారు.ఈ ప్రభుత్వం వచ్చాక నగర సమగ్రాభివృద్ధికి అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి వ్యవస్థ, పార్కులు, అర్బన్ హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్లు, విద్యుత్ సబ్ స్టేషన్లు, శానిటేషన్ కార్యాలయాలు, సచివాలయ భవనాల నిర్మాణాలతో నగర రూపురేఖలలో సమూల మార్పులు తీసుకొచ్చినట్లు వివరించారు. కానీ ఈ ప్రభుత్వం వేసిన రోడ్లపై పర్యటనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నారా లోకేష్ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్షాలకు కనువిప్పు కలిగేలా ర్యాలీ ద్వారా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని మల్లాది విష్ణు అన్నారు.రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో మరీముఖ్యంగా విజయవాడ నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం అప్రతిహతంగా కొనసాగనుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీడీఓ జగదీశ్వరి, డివిజన్ ఇంఛార్జి గుండె సుందర్ పాల్, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, ఒగ్గు గవాస్కర్, పేరం త్రివేణి రెడ్డి, శ్యామ్ బాబు, జగన్మోహన్ రెడ్డి, రంగబాబు, ఆదిరెడ్డి, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగుబోతులను తాకట్టు పెట్టిన ఘనత వైసీపీకే దక్కుతుంది: రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబు



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్రంలో వైసీపీ అవలంబిస్తున్న మద్యం పాలసీ పై విరుచుకుపడ్డ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,టీడీపీ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని, కొన్ని వర్గాలను టార్గెట్ గా చేసుకొని తాగుడుకు బానిసలుగా చేస్తున్నారని, తద్వారా వారి యొక్క కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయని ఆయన అన్నారు రాష్ట్రంలో ప్రజలకు ఆదాయం తక్కువ ఖర్చు ఎక్కువగా ఉందని తద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడిందని తెలిపారు. సంపూర్ణ మద్యపానం చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి మద్యం తాగేవారని తాకట్టుపెట్టి సుమారు 25 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకురావడం విడ్డూరంగా ఉందని అడపా వైసిపిని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగు సంవత్సరాల పరిపాలనలో మద్యనుంచి సుమారు లక్ష ఒక వెయ్యి కోట్లు ఆదాయం రాబట్టిందని ప్రజలను తాగండి తాగుతూ ఊగండి అనే విధానంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుందని భరత్ బాబు అన్నారు. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో 1/3 వంతు మద్యం అమ్మకాల ద్వారానే రాబడుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టి మద్యాన్ని విచ్చలవిడిగా వైసీపీ ప్రభుత్వం అమ్మకాలు జరుపుతుందని భరత్ తెలిపారు. వైసిపి మద్యం పాలసీతో ఆడవారి మెడలో పుస్తెలతాడు కూడా అమ్ముకునే పరిస్థితి నెలకొందని అడపా తెలిపారు. ఇకనైనా వైసీపీ ప్రభుత్వం ప్రజల మేలెరిగి మద్యాన్ని అదుపు చేసి రాష్ట్రంలో కుటుంబాలను రోడ్డున పడకుండా కాపాడాలని వైసీపీ ప్రభుత్వానికి భరత్ బాబు హితవు పలికారు.

## ఎస్సీ, ఎస్టీ సెల్ విభాగంలో సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరరావు అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 22 (ప్రజా పాలన ప్రతినిధి): ఎస్సీ ఎస్టీ విభాగంలో సీఐగా నూతన బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరావుపేట శాననసభ్యులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో సిఐ వెంకటేశ్వరరావు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ విభాగంలో సీఐగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరరావు మంచి వ్యక్తి అని, క్రమశిక్షణ కలిగిన అధికారి అని అన్నారు.

## 21వ రోజులుగా కొనసాగుతున్న రాజన్న ఉచిత భోజనం



జగ్గయ్యపేట ఆగస్టు 22 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని కోదాడ రోడ్ లో గల వైసీపీ పార్టీ కార్యాల యం నందు రాజన్న ఉచిత భోజన కార్యక్రమం గత 21 రోజులుగా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో కొనసాగుతున్నదినియోజకవర్గం నుం డి పలుపనుల నిమిత్తం పట్టణానికివచ్చినవిద్యార్థులు,ఉద్యోగులు, వ్యాపారస్తులు,వివిధ వృత్తులకు చెందిన వారు పట్టణానికి చెందిన నిరుపేదలు,అనాథ వృద్ధులు,నిరాశ్రయులు 825 మంది మంగళవారం రాజన్న ఉచిత భోజనం చేశారు

## చంద్ర కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు పరామర్శ



నందిగామ ఆగస్టు 22 ప్రజా పాలన ప్రతినిది పట్ట ణం లోని 10 వ వార్డులో చంద్ర కోటేశ్వరరావు గుండెపో టుతో మృతి చెందడంతో మంగళవారం ఆయన భౌ తికకాయాన్ని సందర్శించి, శాసనసభ్యులు మొండి తోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి నివా ళులు అర్పించారుఅనంతరం వారి కుటుంబ సభ్య లను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్ర జాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మండల సారధులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను**



జగ్గయ్యపేట ఆగస్టు 22 ప్రజా పాలన ప్రతినిధి స్థానిక బి కన్వెన్షన్ నందు జరిగిన సచివాలయల కన్వీనర్ల స మీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశం అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వత్సవాయి మం డల అధ్యక్షులుగా గుత్తా శంకరరావు,పెనుగం చిప్రో లు మండల అధ్యక్షులుగా కనకపుడి భాస్కరరావు లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉద యభాను నూత నంగా నియమించారు. ఈ సంద ర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి బాధ్యతలను అప్పగించారు. అనం తరం మాట్లాడుతూ నూతనంగా నియమితులైన మండల పార్టీ అధ్యక్షులు గ్రామాలలో అందరినీ కలుపుకుపోతూ పార్టీ ఐక్యతకు కృషి చేయాలని తద్వారా పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. అలాగే రా నున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నా రు.

# రైల్వే సమస్యల పరిష్కారానికి సహకరించండి

**గుంటూరులో ఇబ్బందిగా ఉన్న రైల్వే గేట్ల వద్ద ఆర్ఓబీ, ఆర్యుబీల నిర్మాణానికి చర్యలు తీసుకోండి**

**గుంటూరు పట్టణంలో ప్రస్తుతం ఉన్న రైల్వే బ్రిడ్జిల వద్ద అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టండి**

**గుంటూరు రైల్వే డీఆర్ఎంను కలిసి విన్నవించిన.. ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు, గుంటూరు తూర్పు నాయకులు**



గుంటూరు జిల్లా. గుంటూరు. ఆగస్టు 22 (ప్రజాపాలన ప్రతినిధి.): గుంటూరు పట్టణంలో పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా ప్రధాన ప్రాంతాల్లోని రైల్వే గేట్ ల వద్ద ఆర్ఓబీ, ఆర్యుబీ ల నిర్మాణానికి సహకరించాలని, మరికొన్ని బ్రిడ్జిల వద్ద అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని.. నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవారాయలు, గుంటూరు తూర్పు నియోజకవర్గ నాయకురాలు నూర్ పాతిమా, కార్పొరేటర్లు.. గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణ ను కలసి విన్నవించారు. గుంటూరు లోని ఆయన కార్యాలయం లో కలసి డీఆర్ ఎం కు వినతిని అందజేశారు.పట్టణంలోని..నెహ్రూ నగర్ ( గుంటూరు - తెనాలి వైపు వెళ్లే లైన్) ఎల్ సీ నెంబర్ - 251,సంజీవయ్య నగర్ ( గుంటూరు - విజయవాడ లైన్ ) ఎల్ సి నెంబర్. 2రెడ్డిపాలెం ( గుంటూరు - విజయవాడ లైన్ ) ఎల్ సీ నెంబర్. 2ఎఅలాగే గుంటూరు, రింగ్ రోడ్ వైపు ఉన్న గడ్డిపాడు వద్ద,, ఎల్ సీ నెంబర్ 3 వద్ద .. చాలా సమస్య ఉందని.. ఈ సమస్య పరిష్కారానికి.. ఆర్ఓబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు.పట్టణంలోనిబొంగరాలబీడు వద్దమూడు వంతెనల ప్రాంతం లోని ఆర్యుబి ద్వారా నిత్యం వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయని..ప్రస్తుతం ఈ ఆర్ యూబీ వెడల్పు తక్కువగా ఉన్నందున వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని,, అలాగే ఇక్కడ వర్షం సమయంలో నీరు నిలబడి ఇబ్బందిగా ఉంటుందని.. నీరు పోయేలా గుంటలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాలను కలిపే ప్రాంతం.. శంకర్ విలాస్ వంతెన వద్ద ఉన్న.. ఆర్ ఓబీని.. భారీ వాహనాల రాకపోకలకు వీలుగా,, ట్రాఫిక్ సమస్య ను పరిష్కారం చేసేందుకు గాను విస్తరించాల్సిన అవసరం ఉందని ఇందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై డిఆర్ఎం రామకృష్ణ సానుకూలంగా స్పందించారు.

## కాలిబాట భక్తుల లగేజీకి ఇక 'క్యూఆర్' కోడ్: టిటిడి ఈవో

తిరుమల : శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు తమ లగేజిని, మొబైల్ ఫోన్లను డిపాజిట్ చేసి తిరిగి తీసుకునే ప్రక్రియను వేగంగా, సులభంగా చేపట్టేందుకు డిజిటలైజేషన్, ఆటోమేషన్ ద్వారా నూతనంగా బాలాజి బ్యాగేజ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను అమలు చేస్తున్నామని టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం సివిఎస్వో శ్రీ నరసింహ కిషోర్‌తో కలిసి ఈవో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను డిపాజిట్ చేస్తే తిరిగి తీసుకోవడం ఆలస్యమవుతుందని భావించి కొందరు భక్తులు తమ వెంట ఫోన్లను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.


**దక్షిణ మధ్య రైల్వే**

మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ : www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

**ఇ-వేలం ప్రకటన నం. BZA-07-23-24, తేది: 17/08/2023**

విజయవాడ డివిజన్‌లో పార్కింగ్ స్టాండ్స్, NFR & పే అండ్ యూజ్ టాయిలెట్స్ కాంట్రాక్టుల కోసం IREPS: www.ireps.gov.in లోని 'E-Auction Leasing' మాడ్యూల్ ద్వారా ఇ-వేలం కోసం భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ వారు పద్దెనిమిది సంవత్సరాల వయసు పైబడిన భారత జాతీయులు మరియు కంపెనీలు/సంస్థలను ఆహ్వానిస్తున్నారు.

ఇ-వేలం షెడ్యూలు దిగువ విధంగా వివరించబడినది. వేలంలో ఆఫర్ చేయబడిన ఆస్తుల వివరాలను IREPS వెబ్‌సైట్‌లో చూడవచ్చును.

| కాంట్రాక్టు రకం | వేలంలో ఆఫర్ చేయబడిన లాట్ల సంఖ్య | వేలం షెడ్యూలు తేది మరియు తెరుచు సమయం |
|---|---|---|
| పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు | 09-పార్కింగ్ స్టాండ్ కాంట్రాక్టులు అంటే చిలకలపూడి G2W, పిఠాపురం G2W, కొవ్వూరు G2W, తరిగొప్పుల G2W, పవర్‌పేట G2W, అత్తిలి G2W, బాపట్ల G2W కమ్ G కార్, కావలి G2W కమ్ ప్రి 2W కమ్ G కార్, భీమవరం జంక్షన్ (వెస్ట్) - P 2W | 24/08/2023 11.00 గం. |
| NFR | విజయవాడ మరియు రాజమండ్రి స్టేషన్ల వద్ద ప్రకటనలతో 02-బ్యాటరీ ఆపరేటెడ్ కార్ట్స్ కాంట్రాక్టులు | 24/08/2023 14.00 గం. |
| పే అండ్ యూజ్ టాయిలెట్స్ కాంట్రాక్ట్ | విజయవాడ వద్ద 06-పే అండ్ యూజ్ టాయిలెట్స్ అంటే తారాపేట సైడ్, కావలి, సింగరాయకొండ, గోదావరి, కాకినాడ టౌన్ మరియు యలమంచిలి స్టేషన్లు | 30/08/2023 11.00 గం. |

1. ఇ-వేలములలో పాల్గొనేందుకు డిజిటల్ సిగ్నేచర్ పొందడం బిడ్డరుదారుదే బాధ్యత.
2. బిడ్డరు SBI లో కరెంట్ అకౌంట్ తప్పనిసరిగా కలిగి ఉండాలి మరియు అది IREPSలోని ఇ-ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్‌కు లింక్ కాబడి ఉండాలి.
3. ఇ-వేలంలో పాల్గొనేందుకు వన్‌టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. తద్వారా భారతీయ రైల్వేలలోని ఏదేని డివిజన్‌కు సంబంధించిన ఎటువంటి వేలంలోనైనా పాల్గొనుటకు జియోగ్రాఫికల్ పరిమితులు లేవు.
4. పైన పేర్కొన్న ఇ-వేలం తేదీలపైన టైమ్‌స్లాట్స్ IREPS అప్లికేషన్ (www.ireps.gov.in) లోని ఇ-ఆక్షన్ లీజింగ్ మాడ్యూల్‌లో లభిస్తాయి. వాటిని గమనించి తదనుగుణంగా వేలంలో పాల్గొనవలెను.

ఇ-వేలం సమయంలో IREPS పోర్టల్‌లో కలిగే ఎలాంటి ఆటంకాలకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించజాలదు. బిడ్డర్లు ఇ-వేలం విధానమును అర్థం చేసుకుని మరియు పాల్గొనేందుకు IREPS అప్లికేషన్ (www.ireps.gov.in) లోని హోమ్ పేజీలో లెఫ్ట్ నావిగేషన్ బార్‌లో లభించే లెర్నింగ్ సెంటర్ లింక్ ద్వారా యూజర్ మాన్యువల్ చదువుకోవలసిందిగా సూచించబడుతున్నారు.

A1330 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ


# రోత పుట్టిస్తున్న రోడ్డు ప్రయాణం

**నరకప్రాయంగా మారిన రహదారులు**

**డా యం. సురేష్ బాబు, అధ్యక్షులు, జిల్లా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్**



గుత్తి: గుత్తి నుండి గుంతకల్లు పత్తికొండ, తాడిపత్రి నుంచికడపకు వెళ్లాలంటే రోత పుడుతుంది. గుత్తి పట్టణంలోని గాంధీ చౌక్ నుండి గుంతకల్లు వరకు గుంతలమయం అయ్యి బండి ముందుకెళ్లనిపరిస్థితి నెలకొంది. రైల్వే బ్రిడ్జి పైన, చెరువు కట్టదగ్గర నుండి నాగసముద్రం క్రాస్ వరకు రెండు మూడు అడుగులు గుంతలు ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పై మోకాలి లోతు గుంతలు పడ్డాయి. వాహనాల వేగం పది కిలోమీటర్లు లోపే ఉండి అప్రమత్తంగా లేకపోతే గాయాలపాలు కావాల్సిందే. గుత్తి ఔటర్ రింగు రోడ్డు ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి. ఔటర్ రింగు రోడ్డు పనులు మొదలుపెట్టి ఏడు సంవత్సరాలు గడిచినా నలభై శాతం పనులు పూర్తి కాలేదు. హైవే, రైల్వే లైన్ పై బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి కాలేదు. హైవే వైపు రెండు పిల్లర్లువేసి నాలుగు సంవత్సరాలవుతుంది దిష్టి బొమ్మలు లాగా ఉన్నాయి తప్ప బడ్జెట్ కేటాయింపులు లేక పనులు జరగడం లేదు. ఇప్పటికి జరిగిన పనులకు బిల్లులు కాక కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఎక్కడివక్కడ పనులు నిలిచిపోవడంతో స్తబ్దత నెలకొంది. గుత్తి గుంతకల్లు రోడ్డు లో ప్రమాదం జరగని రోజంటూ ఉండదు. రాజాపురందగ్గర రోడ్డు, కల్వర్టు పనులు జరగబట్టి ఐదు సంవత్సరాలయ్యింది. ఇప్పటికి ముగ్గురు కాంట్రాక్టర్లు మారారు, ఒక కాంట్రాక్టర్ మృతి చెందారు. గత సంవత్సరం టిప్పర్ కొట్టుకు పోయింది, కారు, ఎద్దులబండి కొట్టుకుపోయినా అధికారుల కుచలనం లేదు. వారం రోజులు వాట్సాప్ లో ఉంటాయి తరువాతప్రజలు మరిచిపోతారు అనే భావన రోడ్లుభవనాల శాఖ అధికారుల తీరు. ఇటీవల కాలంలో ప్రతి రోజు రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. మొన్న రజాపురం లో వారం క్రితం గొల్లలదొడ్డి దగ్గరయువకుడు తల పగిలి చనిపోయాడు, ఇలా ఎందరో అకాల మరణం పొంది కన్నవారికి కంతశోకం పెడుతున్నారు.పోయిన వారిని ఎలాగూ తీసుకురాలేము,ఉన్నవారికైనా కాపాడుదాం అనే ఉద్దేశం అధికారులకులేదు.ప్రజలు గుంతకల్లు కు వెళ్లాలంటే ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. ఆయిల్ కంపెనీలడిపోలు ఉండటంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. పామిడి నాగసముద్రం రోడ్డు కొంతమేర బాగుంది. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే వజ్రకరూరు మీదుగా వెళుతున్నారు.నిండా నిర్లక్ష్యం, దీనికి తోడు ఆర్అండ్‌బి లో సిబ్బంది లేరు, ఉన్న కొద్ది పాటి ఇంజినీర్ల పరిధి ఎక్కువయ్యింది. కనీసం వారానికి ఒక్క రోజైనతనిఖీ చేయాల్సిన అధికారులు రెండు నెలల ఒకసారి రావటంలేదు. ప్రమాదాలు నివారించడానికి హెచ్చరిక బోర్డు ఉండదు, రేడియం స్టిక్కర్ అంటించరు, దగ్గరకు వెళ్లేంత వరకు తెలియదు రోడ్డు మధ్యలో పెద్ద మట్టి దిబ్బ ఉన్నదని. ప్రమాదం జరిగిన తరువాత పారితోషకం చెక్కులు ఇవ్వడానికి జిల్లా నలుమూలల నుండి నాయకులు వస్తారు, ఆ పారితోషికం ఏదో వారి జోబి నుండి ఇస్తున్నట్లు పేపర్ లో వార్తలు. నియోజకవర్గంలో రోడ్లుఅధ్వాన్నం పరిస్థితిలో ఉన్నాయనిస్థానిక శాసనసభ్యులకు, ప్రజా ప్రతినిధులకు తెలియదా? మీ నిర్లక్ష్యం వలన విలువైన ప్రాణాలు బలి అవుతున్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర మాని త్వరితగతిన రోడ్డు, కల్వర్టు, బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలి. నిత్యం గుత్తి , అనంతపురం వెళ్లాలంటే ఇదే రోడ్డు పై వెళుతున్నా చలనం లేదు. గ్రామీణ ప్రాంత రోడ్లు మరీ అధ్వాన్నంగా తయారయ్యాయి. వైటి చెరువు, తుర్కపల్లి, అబ్బేదొడ్డి, పూలేటి ఎర్రగుడి, అణగణదొడ్డి, అబ్బేదొడ్డి మామదురు రోడ్డు కంకర తేలి ఉంది. గ్రామీణ ప్రాంత రోడ్లకు కనీసం ఒక్క రూపాయి కేటాయించలేదు ఈ మూడు సంవత్సరాలలో. సర్పంచ్ లకు నిధులు లేవు, జాతీయ పనికి ఆహార పథకానికి నిధులు తగ్గింపు, రోడ్లకు నిధులు కేటాయించకుండా అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందో దేవుడికెరుక.

# సెయింట్ ఆన్స్ లో విజయవంతంగా ముగిసిన అప్లికేషన్స్: ఆఫ్.ఎ.ఐ. వర్క్ షాప్



చీరాల, ఆగష్టు 22, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి లో అప్లికేషన్స్ ఆఫ్ ఎ.ఐ.పై, రెండు రోజుల వర్క్ షాపు విజయవంతంగా ముగిసిందని, కళాశాల సెక్రటరి వనమా రామ కృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలిపారు.ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ విభాగాల వారి సంయుక్త ఆధ్వర్యంలో, ఈ నెల 21 నుండి 22 వరకు, 2 రోజుల పాటు, బి.టెక్ 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, అప్లికేషన్స్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై, వర్క్ షాపును నిర్వహించి నట్లు, కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు. ఈ వర్క్ షాపును డి. సాయి సతీష్, సి.ఇ.జి. ఇండియన్ సర్వవర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు, ఎ.ఐ.యం.ల్ విభాగాధిపతి డాక్టర్ హరికిషన్ తెలిపారు.కళాశాల ప్రధానఅధ్యాపకులు మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యొక్క పరిధి చాలా విస్తృతమైందని, వివిధ రంగాలలో ఎన్నో పరిష్కృతం కాని సమస్యలకు, చాలా త్వరితంగా పరిష్కారాలను కనుగొనవచ్చని తెలిపారు. వర్క్ షావ్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను ఉపయోగించి, వివిధ రకాలైన సమస్యలకు కోడింగ్ ని రూపొందించి, తగిన పరిష్కారాలను కనుగొనుటపై, విద్యార్థులకు అవగాహన కల్పించి, వాటిపై ప్రాక్టికల్స్‌ను నిర్వహించా రని, ఐ.టి విభాగాధిపతి డాక్టర్ యన్.ఇంద్రనీల్ తెలిపారు. ఏ.ఐ. మోడల్స్ తయారు చేయడానికి, సి.యన్.యన్., యోలోటూల్స్ విద్యార్థులు ఉపయోగించారని తెలిపారు. వర్క్ షాపునందు విద్యార్థినీ, విద్యార్థులు కృత్రిమ మేధను ఉపయోగించి, వైద్యరంగంలో కాన్సర్ కణాలను గుర్తిం చుట, పలు చిత్రాలలో వస్తువులను, జీవాలను గుర్తించుటకు కావలసిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మోడల్స్‌ను తయారుచేశారని ఎ.ఐ.యం. ల్ విభాగాధిపతి డాక్టర్ హరికిషన్ తెలిపారు. వర్క్ షాపు ముగింపు సభలో డి. సాయిసతీష్ మాట్లాడుతూ, రానున్న రోజులలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) పెను మార్పులకు నాంది పలుకుతుందని, కృత్రిమ మేధ వలన ట్రాఫిక్ సమస్యలు తీర్చవచ్చని, ఈ-కామర్స్, ఆర్థిక లావాదేవిలో అవకతవకలను గుర్తించవచ్చునని, స్వయం చోదక వాహనాలను తయారు చేయవచ్చని, చాట్ బోట్ ద్వారా కస్టమర్లకు సేవలను అందించవచ్చని, సెక్యూరిటీ సిస్టమ్స్ నందు ఫేస్ రికగ్నిజిషన్ ద్వారా, రక్షణ కల్పించ వచ్చని వివరించారు.వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా, కాన్సర్ కణాలను గుర్తించవచ్చని, రక్త కణాలలోని లోపాలను ముందుగానే గుర్తించి, తగు చర్యలను చేపట్టవ చ్చని, తద్వారా అంతుచిక్కని ఎన్నో వ్యాధులకు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా, పరిష్కారం లభిస్తుందన్నారు. వర్క్ షాపు నందు తయారు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మోడల్స్‌ను ప్రదర్శించి, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురి విజేతలకు రు.3వేలు నగదు బహుమతులను అందజేశారని, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనాలు ఎక్కువ

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి**




చీరాల, ఆగష్టు 22, ప్రజాపాలన : తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, అధిక పంట దిగుబడి పొందే అవకాశం, ప్రకృతి వ్యవసాయంతో సాధ్యపడుతుందని, ప్రకృతివ్యవసాయంతో ప్రయోజనాలు ఎక్కువని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి స్పష్టం చేశారు. చీరాల మండలం బుర్లవారిపాలెం పంచాయతీ పరిధిలో, ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి, విశిష్ట అతిథిగా చైర్మన్ రమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, రైతాంగ అభ్యున్నతి కై, వైసిపి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, అర్హులైన ప్రతి ఒక్క రైతుకు అవి అందేలా, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జి కర ణం వెంకటేష్ లు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా, పంటలు పండించి,అధిక దిగుబడి పొంది రైతులు ఆర్థి కంగా స్థిరపడాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రకృతి వ్యవసాయ బాపట్ల జిల్లా అధికారిణి వాణిశ్రీ మాట్లాడుతూ, రైతులకు మెరుగైన లాభాలు వచ్చేందుకు, కషాయాలను కూడా అందుబాటులో ఉంచుతామని, జీవామృతం తయారు చేసే విధానాన్ని, అధికా రులు సిబ్బందితో కలిసి, చేసి చూపించి, రైతులకు అవగాహన కల్పించారు. రికార్డులను పరిశీలించి, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ రమణారెడ్డి, జిల్లా అధికారిణి వాణిశ్రీ లతో పాటు, ప్రకృతి వ్యవసాయ మండల ఎల్.ఐ.శ్రీనివాసరెడ్డి, యూనిట్ ఐసిఆర్పీలు గవిని యానాదిరావు, బోయిన స్వాములు, మల్లవరపు యేసురత్నం, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

– మహిళా రైతును అభినందించిన చైర్మన్, జిల్లా అధికారిణి

చీరాల మండలం తోటవారిపాలెం యూనిట్‌లోని, బుర్లవారిపాలెం లో ప్రకృతి వ్యవసాయం విధానంలో ఆకుకూరలు, కూరగాయలు పండి స్తున్న మహిళా రైతు గవిని ఈశ్వరిని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారిణి వాణిశ్రీ, అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆకుకూరలు, కూరగాయల బలానికి మహిళా రైతు ఈశ్వరి ద్రవ జీవా మృతం తయారుచేసి వినియోగిస్తూ, రైతులకు స్ఫూర్తి నిచ్చిందన్నారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా, కూరగాయలు సాగు చేస్తున్నారని, కేవలం జీవామృతం ద్వారా పండిస్తున్నారని తెలిపారు. జీవామృతాన్ని ఆవు పేడ, ఆవ, కొంచెం బెల్లం నీటి లో కలిపి, ఐదు రోజులు నాన బెట్టి స్ప్రే చేస్తారని, ఎలాంటి రసాయన ఎరువులు, ఎలాంటి మందులు వాడకుండా, తక్కువ ఖర్చుతో పండిస్తున్న నాణ్యమైన కూరగాయలను, మంచి ధరకు కొనుక్కుంటున్నారని, కనుక మండలంలో ఉన్న రైతులు ఈ విధంగా కూరగాయలు, ఆకుకూరలు పండించాలని సూచించారు. కార్యక్ర మంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, మండల ప్రకృతి వ్యవసాయ ఎల్.ఐ శ్రీనివాస రెడ్డి, తోటవారిపాలెం యూనిట్ ఎల్.సి.పి.ఆర్ లు స్వరూప, శిరీష, కవిత, రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈఎస్ఐ హాస్పిటల్ సమస్యలు

**ఢిల్లీలో ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్ ని కలిసిన తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి**



ప్రజాపాలన న్యూస్ తిరుపతి :గత వారం క్రితం తిరుపతి ఈఎస్ఐ హాస్పిటల్ని తనిఖీ చేసిన ఎంపీ మద్దిల గురుమూర్తి సమస్యల సత్వర పరిష్కారానికి నేడు ఢిల్లీలో ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్ డా.రాజేంద్ర కుమార్ (ఐఏఎస్)ని కలిశారు. ఈ సందర్భంగా తన తనిఖీలో కనీస మౌలిక వసతులు లేని విషయాన్ని గమనించానని ప్రస్తుతం ఉన్న 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్ళకి దీటుగా సేవలు అందించే విధంగా సిద్ధం చేయాలని కోరారు. తిరుపతి ఈఎస్ఐ హాస్పిటల్లో అధునాతన వైద్యపరికరాలు లేనందువలన సకాలంలో మెరుగైన వైద్యం అందడంలో జాప్యం జరుగుతుందని తద్వారా రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని రోగుల ఆరోగ్య భద్రత దృష్ట్యా సత్వరమే తిరుపతి ఈఎస్ఐ హాస్పిటల్లో అదునాతన వైద్యాన్ని ప్రవేశపెట్టి రోగులకు అందించాలని కోరారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న హాస్పిటల్ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అలాగే శ్రీ సిటీలో నిర్మించనున్న ఈఎస్ఐ హాస్పిటల్ పనులు వేగవంతం చేయాలని ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్ ని కోరారు.

# దశబ్దాల తర్వాత మెగా ఫాంటసీ..




టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయన కొత్త సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ వస్తున్నాయి. ఇందులో భాగంగానే యూవీ క్రియేషన్స్.. తమ బ్యానర్‌పై చిరంజీవి 157వ సినిమాను అఫీషియల్‌గా ప్రకటించింది. 'మెగా స్టార్ అనే శక్తి కోసం నిప్పు, నీరు, ఆకాశం, భూమి, వాయువు అనే పంచభూతాలు కలుస్తున్నాయి. ఈ సారి మెగా మాస్ యూనివర్స్‌ను మించి ఉండబోతుందని' అంటూ క్యాప్షన్ రాసుకొచ్చింది. క్యాప్షన్‌కు తగ్గట్టే పోస్టర్‌ను కూడా ఇంట్రెస్టింగ్‌గా డిజైన్ చేశారు. పోస్టర్‌ను చూస్తుంటే ఇది సోషియో ఫాంటసీ మూవీ అని అర్థమవుతోంది. అంటే దశాబ్దాల తర్వాత చిరు మళ్లీ ఇలాంటి కథలో రానున్నారు. గతంలో చిరు ప్రధాన పాత్రలో సోషియో ఫాంటసీ వచ్చిన 'జగదేకవీరుడు అతిలోకసుందరి' సూపర్ హిట్‌గా నిలిచింది. ఆ తర్వాత పంచభూతాల నేపథ్యంలోనే వచ్చి 'అంజి' పర్వాలేదనిపించింది. అయితే అప్పటి నుంచి మళ్లీ చిరు ఇలాంటి సోషియో ఫాంటసీ సినిమా చేయాలని అభిమానులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ఇప్పుడు ఫైనల్‌గా మెగా 157 రూపంలో ఫ్యాన్స్ కల తీరబోతోంది. మరి వశిష్ట ఎలాంటి విజువల్ వండర్ అందిస్తారో చూడాలి. ఇక పోస్టర్ విషయానికొస్తే.. ఓ పెద్ద శిల మీద బంగారు నక్షత్రం గుర్తుపై ఉన్న గళ్లలో.. నిప్పు, నీరు, ఆకాశం, భూమి, వాయువు.. పంచభూతాలతో నింపుతూ మధ్యలో త్రిశూలాన్ని పొందుపరిచి చూపించారు. ఇది చూస్తుంటే భారీ ప్లానింగ్‌తోనే వస్తున్నట్లు కనిపిస్తోంది. ఇక్కడ ఇలా.. అక్కడ అలా అయితే ఇది కాన్సెప్ట్ పోస్టర్ కాబట్టి.. ఎక్కువగా ఏమీ ఇతర వివరాలు రివీల్ చేయలేదు. ఇప్పటికీ ప్రచారంలో సంగీత దర్శకుడు కీరవాణి, కెమెరామెన్ చోటా కె నాయుడులతో సహా ఎవరినీ పేర్లను కూడా ఇందులో చెప్పలేదు. సినిమాకు ఇంకా చాలా సమయం ఉంది కాబట్టి.. ఆచితూచి సందర్భాన్ని బట్టి ఒక్కొక్కరిని పరిచయం చేసే అవకాశం ఉంది. యూవీ క్రియేషన్స్ అప్డేట్‌తో పాటు గోల్డెన్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న మెగా 156 అప్డేట్ కూడా వచ్చింది. '4 దశాబ్దాలుగా వెండితెరను ఏలుతున్న లెగసీ, లక్షలాది మందికి భావోద్వేగాలను కలిగించే వ్యక్తిత్వం, తెర ముందూ, తెరవెనకా ఒకేలా పిలవబడే వ్యక్తి..' అని రాసుకొచ్చి ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 155 సినిమాల తర్వాత రాబోతున్న ఈ సినిమా మెగా రాకింగ్‌గా ఉండనుందని పేర్కొంది. బంగార్రాజు ఫేమ్ కల్యాణ్ కృష్ణ దర్శకత్వంలో.. మలయాళ సూపర్ హిట్ చిత్రం బ్రో డ్యాడీకి రీమేక్‌గా ఈ చిత్రం రానుంది.


## “చంద్రముఖి 2”

# తెలుగు స్టేట్స్ డిస్ట్రిబ్యూటర్స్ లాక్.!





మల్టీ టాలెంటెడ్ హీరో రాఘవ లారెన్స్ హీరోగా బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ ముఖ్య పాత్రలో దర్శకుడు పి వాసు తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ హారర్ థ్రిల్లర్ చిత్రమే "చంద్రముఖి 2". మరి సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటించిన సెన్సేషనల్ హిట్ చిత్రం చంద్రముఖి కి సీక్వెల్ గా ఇన్నాళ్ల తర్వాత వస్తున్నా ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇక మేకర్స్ ఆల్రెడీ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా రిలీజ్ గా ఫిక్స్ చేయగా లేటెస్ట్ గా అయితే మన తెలుగు స్టేట్స్ డిస్ట్రిబ్యూషన్ పై క్లారిటీ వచ్చింది. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ అయినటువంటి రాధాకృష్ణ ఎంటర్టైన్మెంట్స్ వారు మంచి ధరకి కొనుగోలు చేసి ఈ వినాయక చవితి కానుకగా అయితే తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయబోతున్నారు. ఇక ఈ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీతం అందించగా లైకా ప్రొడక్షన్స్ వారు భారీ బడ్జెట్ వెచ్చించి ఈ చిత్రాన్ని నిర్మాణం వహించారు.

# ఓటిటిలో “అతిథి” గా వెర్సటైల్ నటుడు వేణు ఎంట్రీ.!





మన టాలీవుడ్ లో ఉన్నటువంటి కొందరు ఏస్ నటీనటులు మెయిన్ గా 2000 దశకంలో అయితే తమ నటనతో అలరించిన నటీనటులు చాలా మంది ఉన్నారు. అయితే వారిలో కొందరు ఇక సమయం గడిచే కొద్దీ తక్కువ సినిమాల్లోనే కనిపిస్తూ వచ్చి కొన్నాళ్ళకి బ్రేక్ ఇచ్చారు. మరి అలా బ్రేక్ తర్వాత ఓ నటుని రీఎంట్రీ ఆడియెన్స్ లో ఆసక్తి రేపింది. అతడే వేణు తొట్టెంపూడి."చిరునవ్వుతో", "హనుమాన్ జంక్షన్", "పెళ్లాం ఊరెళితే" వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు నవ ఎంటర్టైన్మెంట్ ని ఇచ్చిన హీరో వేణు తొట్టెంపూడి మాస్ మహారాజ రవితేజ నటించిన "రామారావు ఆన్ డ్యూటీ" లో అయితే కీలక పాత్ర చేశారు. మరి ఈ చిత్రం అంత సక్సెస్ కాలేదు. ఇక దీని తర్వాత అయితే వేణు సాలిడ్ ఓటిటి ఎంట్రీతో మంచి కం బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధం అయ్యారు.ప్రముఖ స్ట్రీమింగ్ యాప్ డిస్నీ హాట్ స్టార్ లో ఓ థ్రిల్లర్ సిరీస్ "అతిథి" అనే సరికొత్త సిరీస్ఈ లో తాను కనిపిస్తున్నట్టుగా ఇప్పుడు కన్ఫర్మ్ అయ్యింది. మరి దీని నుంచి రిలీజ్ చేసిన పోస్టర్ కూడా మంచి ఆసక్తిగా ఉంది.మరి ఈ పోస్టర్ లో తన ముఖాన్ని పూర్తిగా రివీల్ చేయలేదు కానీ గాయాలతో ఇంటెన్స్ లుక్స్ తో తాను కనిపిస్తున్నారు. మరి ఈ సిరీస్ ని అయితే హాట్ స్టార్ వారు తమ హాట్ స్టార్ స్పెషల్స్ లో భాగంగా అతి త్వరలోనే స్ట్రీమింగ్ కి తీసుకురానున్నారు.

# అకిరా ఎంట్రీ.. రేణు దేశాయ్ ట్విస్ట్



స్టార్ హీరోల కొడుకులు మళ్లీ హీరోలు కావడం చాలా కామన్. బాలకృష్ణ, నాగార్జునలు కూడా అలా తండ్రి వారసత్వంతో వచ్చిన వారు. ఇప్పుడు ఉన్న చాలా మంది స్టార్ హీరోలు తండ్రి వారసత్వం తీసుకొని వచ్చినవారే. ఈ క్రమంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఎప్పుడెప్పుడు హీరోగా ఎంట్రీ ఇస్తాడా అని అందరూ ఎదురు చూస్తున్నారు. ఫ్యాన్స్ కూడా కుదిరినప్పుడల్లా ఇదే విషయాన్ని తరచూ అడుగుతూనే ఉన్నారు. అయితే, ఈ విషయంలో పవన్ మాజీ భార్య రేణు దేశాయ్ షాకింగ్ కామెంట్స్ చేసింది. అసలు అకీరా నందన్ కి మీరో అవ్వాలనే కోరికే లేదని, నటన పట్ల పెద్దగా ఆసక్తి లేదు అని చెప్పి షాకిచ్చింది. ఈ మాట విన్న తర్వాత ఫ్యాన్స్ గుండె పగిలినంత పని అయ్యింది. అసలు రేణు దేశాయ్ ఈ మాట ఎందుకు చెప్పాల్సి వచ్చింది అంటే..ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు కె. రాఘవేంద్రరావు తన మనవడు కార్తికేయ, పవన్ కళ్యాణ్ తనయుడు అకీరా నందన్‌తో కలిసి ఉన్న ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. వీరిద్దరూ యూఎస్ లోని ఫిల్మ్ స్కూల్లో తమ చదువును ప్రారంభిస్తున్నారని రాఘవేంద్రరావు పేర్కొన్నారు. దీంతో, వీరిద్దరూ యాక్టింగ్ పై ఫోకస్ పెడుతున్నారని అందరూ అనుకున్నారు. ముఖ్యంగా అకీరా హీరోగా తన ఎంట్రీపై ఇప్పటి నుంచే ఫోకస్ పెట్టాడు అని అందరూ అనుకున్నారు. అయితే, అభిమానులకు ఈ విషయంలో రేణు దేశాయ్ ఊహించని షాక్ ఇచ్చింది. ఇప్పటి వరకు అయితే, అకీరాకు హీరో అవ్వాలనే కోరిక లేదు అని చెప్పింది. భవిష్యత్తులో ఏం జరుగుతుందో మాత్రం తాను ఇప్పుడే చెప్పలేనని ఆమె అన్నారు. తాను ఇన్ స్టాగ్రామ్ లో పోస్టు పెట్టిన ప్రతిసారీ మీకు నచ్చింది మీరు ఊహించుకోకండి అని ఫ్యాన్స్ ని ఉద్దేశించి కామెంట్ చేశారు. నిజంగా, అకీరా సినిమాల్లోకి రావాలి అనుకుంటే, ఆ విషయాన్ని తానే అందరికన్నా ముందు ప్రకటిస్తానని ఆమె చెప్పడం విశేషం. ఒక్కసారిగా అకీరాకి హీరో అవ్వడం ఇష్టం లేదు అని ఆమె చెప్పిన మాటలు అదరినీ షాకింగ్ కి గురి చేశాయి. అయితే, భవిష్యత్తులో మాత్రం కచ్చితంగా అకీరా హీరో అవ్వడం కాయం అని ఇప్పటికీ ఫ్యాన్స్ నమ్ముతున్నారు. మరి ఆ రోజు ఎప్పుడు వస్తుందో చూడాలి.

# పవర్ఫుల్ ప్రాజెక్ట్ తో “రాక్షసుడు” డైరెక్టర్ నెక్స్ట్.!




మన టాలీవుడ్ లో ఉన్నటువంటి టాలెంటెడ్ దర్శకుల్లో రాక్షసుడు అలాగే మాస్ మహారాజ రవితేజతో చేసిన భారీ యాక్షన్ డ్రామా ఖిలాడి దర్శకుడు రమేష్ వర్మ కూడా ఒకరు. మరి ఖిలాడి చిత్రం అనుకున్న రేంజ్ సక్సెస్ అయితే అందుకోలేదు. ఇక ఈ చిత్రం తర్వాత తాను ఏ ప్రాజెక్ట్ చేస్తాడు అనేది సస్పెన్స్ గానే మిగలగా ఇప్పుడు తాను భారీ ప్రాజెక్ట్ తో ముందుకు వచ్చాడు. కోలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ వారితో "శివోహం" అనే పవర్ఫుల్ ప్రాజెక్ట్ ని దర్శకుడు బర్త్ డే కానుకగా అయితే అనౌన్స్ చేసారు.. అయితే హీరో ఎవరు సహా ఇతర క్యాస్టింగ్ పై అయితే ఎలాంటి అప్డేట్ మేకర్స్ ఇవ్వలేదు. కానీ డిజైన్ చేసిన పోస్టర్ మాత్రం ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఇక ఈ చిత్రంపై మరిన్ని డీటెయిల్స్ ముమ్ముందు రానున్నాయి.

# అందుకే తంబీలు కీరవాణిని దించారా?



ఇటీవలే శంకర్ హిట్ సినిమా 'జెంటిల్మెన్' కి సీక్వెల్ గా' జెంటిల్మెన్ -2' ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ సీక్వెల్ కి గోకుల్ కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా...' జెంటిల్మెన్' నిర్మాత కె.టి .కుంజు మోన్ నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా తెలుగు దిగ్గజం కీరవాణిని తీసుకున్నారు. జెంటిల్మెన్ కి రెహమాన్ బాణీలు అందించగా..సీక్వెల్ బాధ్యతలు కీరవాణికి అప్పగించారు. మరి రెహమాన్ రావాల్సిన స్థానంలోకి కీరవాణి ఎలా వచ్చారంటే? కోలీవుడ్ నుంచి ఇంట్రెస్టింగ్ విషయాలే లీకవుతున్నాయి. వాస్తవానికి ఈ సినిమాకి సంగీతం అందించమని ముందుగా రెహమన్ ని నిర్మాత కోరారుట. కానీ రెహమాన్ తిరస్కరించినట్లు వినిపిస్తుంది. ఆయన ఏ కారణంతో రిజెక్ట్ చేసారు? అన్నది తెలియదు గానీ... రెహహాన్ బిజీ షెడ్యూల్ కూడా మెయిన్ రీజన్స్ లో ఒకటి కావొచ్చు. ఆ వెంటనే కీరవాణిని లాక్ చేసారు. ఇక్కడ కీరవాణి ఎంపిక వెనుక చాలా విషయమే కనిపిస్తుంది. 'ఆర్ ఆర్ ఆర్' చిత్రంలో నాటు నాటు పాటకు గాను ఆస్కార్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రానికి.. ఆ పాటకి సంగీతం అందించింది కీరవాణి. ఈ నేపథ్యంలో కుంజు మోన్ ఎక్కడా రాజీ పడలేదు. తన సినిమాకి ఆస్కార్ రేంజ్ కంపోజర్ కావాలని కీరవాణిని దించారు. రెహమాన్ కి పోటీగా కీరవాణిని తెరపైకి తెచ్చినట్లు కోలీవుడ్ లో గుస గుస వినిపిస్తుంది. పైగా జెంటిల్మెన్ -2 లాచింగ్ రోజున కీరవాణిని సాలువా..పూల మాలతో చిత్ర బృందం తరుపున సన్మానించారు. ఓ తమిళ వేదికపై తెలుగు సంగీత దర్శకుడికి ఇలాంటి గౌరవం దక్కడం పెద్ద విషయమే. సాధారణంగా తమిళ వేదికలపై తెలుగు వారికి ఇలాంటి గౌరవాలు చాలా అరుదు. కొన్ని రకాల కారణాలు అందుకు అడ్డంకిగా కనిపిస్తాయి. కానీ తమిళ నిర్మాత అయిన కుంజుమోన్ అలాంటి వాటిని పక్కనబెట్టి కీరవాణిని సత్కరించడం నిర్మాతలందరి గౌరవాన్ని పెంచినట్లు అయింది. తమిళ పరిశ్రమ అంటే ఉండే ఓ చిన్న విమర్శని కుంజుమోన్ ఆ రకంగా తొలగించే ప్రయత్నం చేసారు.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES “D.NO : 3-88, “C/O CHANDRA THEATER,“ GOSALA VILLAGE, “MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151.“MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.